# త్రిత్వం

(భాగం-3, 4)



పరిశుద్ధ గ్రంథం యొక్క ప్రాథమిక సత్యాలు

**పాఠం -- 12 C,D**

# త్రిత్వం

## (భాగం-3, 4)

## త్రిత్వము - కుమారుడు

ఇప్పుడు మనం త్రిత్వము అనే క్రైస్తవుల అతి ముఖ్యమైన పాఠంలో కుమారుని గురించి పరిశోధించబోతున్నాము. ఇందులో,

- ✓ కుమారుడు ఎవరు?
- ✓ కుమారుడు మరియు తండ్రి ఒక్కరేనా?
- ✓ కుమారుడు మరియు తండ్రి సమాన హోదాలో ఉన్నవారా?
- ✓ దేవునికి మరియు యేసుక్రీస్తుకు ఉన్న సంబంధం ఏమిటి?
- ✓ యేసుక్రీస్తుకు ఆది మరియు అంతము ఉన్నాయా?
- ✓ యేసు పాత నిబంధనలో ఉన్నారా?
- ✓ పాత నిబంధనలో కార్యములను జరిగించినది ఎవరు?
- ✓ పాత నిబంధనలో దూతగా వచ్చింది ఎవరు?

అనే ప్రశ్నలకు బైబిల్ ఆధారంగా సమాధానాలను పరిశోధిద్దాం.

### యేసు గురించి క్రైస్తవుల పరిస్థితి

**మత్తయి 16 : 13 – 16**

**13 యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చి మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా**

**14 వారుకొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు**

**చెప్పుకొనుచున్నారనిరి.**
**15 అందుకాయనమీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను.**
**16 అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.**

యేసు తన శిష్యులను చూచి, జనులు నన్ను ఎవరని చెప్పుకుంటున్నారు అని అడిగినప్పుడు, కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననీ, కొందరు యిర్మీయా అనీ, మరికొందరు ఏలీయా అనీ, ఇంకొందరు ప్రవక్తలలో ఒకరని చెప్పుకుంటున్నారు అని చెప్పారు (**మత్తయి 16:13-14**). ఇదే పరిస్థితి దేవుని గురించి, ఆయన కుమారుని గురించి, పరిశుద్ధాత్మ గురించి నేటి క్రైస్తవులలో కనిపిస్తోంది. అదెలాగంటే, తండ్రి పాత నిబంధనలో ఉన్నాడని, ఆ తర్వాత యేసుగా భూమికి వచ్చాడని, నేడు పరిశుద్ధాత్మగా సంచరిస్తున్నాడని చెబుతున్నారు. ఇంకా కొందరు ముగ్గురు దేవుళ్ళు ఉన్నారని , మరికొందరు ముగ్గురూ ఒక్కరే దేవుడని, ఇంకొందరు యేసే దేవుడని, మరికొందరు యెహోవా మాత్రమే దేవుడని చెప్పుకుంటున్నారు.

కానీ వీరిలో తండ్రి ఎవరు? కుమారుడు ఎవరు? పరిశుద్ధాత్మ అంటే ఏమిటి? అనే విషయాల గురించి ఆ రోజుల్లో యేసును ఎలాగైతే ఎరుగక ఉన్నారో, నేటి క్రైస్తవుల పరిస్థితి కూడా అలాగే ఉంది. అయితే తండ్రి దీనిని బయలుపరిస్తే తప్ప ఎవరూ దీని గురించి తెలుసుకునే అవకాశం లేదు. కానీ, యేసు తన శిష్యులను చూచి, మీరు నన్ను ఎవరని అనుకుంటున్నారు అని అడిగారు. దానికి పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు అని చెప్పాడు.

కాబట్టి, యేసు మరణము లేని సజీవుడగు దేవుని కుమారుడు అని చెప్పబడింది. యేసు తండ్రినే, తండ్రియైన దేవుడు అని ఆయన శిష్యులు సత్యము ద్వారా తెలుసుకున్నారు. ఈ రహస్యమును రక్తమాంసములు వారికి బయలుపరచలేదు; పరలోకమందున్న తండ్రియే దీనిని బయలుపరిచారు (**మత్తయి 16:17**). క్రీస్తు శిష్యులుగా పిలువబడే నిజమైన సంఘానికి క్రీస్తు ఎవరు, దేవుడు ఎవరు అనే విషయాన్ని తండ్రియే బయలుపరిచారు.

## యేసు అంటే రక్షకుడు

**మత్తయి 1 : 21**

**తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు2 అను పేరు పెట్టుదువనెను.**

యేసు అనే గ్రీకు పదానికి "రక్షకుడు" అని అర్థం. "మెస్సీయ" అనే హెబ్రీ పదానికి గ్రీకు భాషలో "క్రీస్తు" అని చెప్పబడుతుంది. క్రీస్తు అంటే "అభిషేకం చేయబడినవాడు" అని అర్థం. ఈ విధంగా యేసు లోక రక్షకునిగా అభిషేకం చేయబడి ఉన్నారు; కావున, యేసు లోక రక్షకునిగా ఉన్నారు (**1 యోహాను 4:14**). ఈ రక్షకుడు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తు.

## యేసు, తండ్రి ద్వారా సృష్టించబడినవారు

**కొలొస్సయులకు 1 : 15**

**ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.**

**ప్రకటన 3 : 14**

**...ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడు**

## హెబ్రీయులకు 2 : 11

**పరిశుద్ధపరచు వారికిని పరిశుద్ధపరచబడు వారికిని అందరికి ఒక్కటే మూలము...**

## సామెతలు 8 : 22 – 24

**22 పూర్వకాలమందు తన సృష్ట్యారంభమున తన కార్యములలో ప్రథమమైనదానిగా యెహోవా నన్ను కలుగజేసెను.**
**23 అనాదికాలము మొదలుకొని మొదటి నుండి భూమి ఉత్పత్తియైన కాలమునకు పూర్వము నేను నియమింపబడితిని.**
**24 ప్రవాహజలములు లేనప్పుడు నీళ్లతో నిండిన ఊటలు లేనప్పుడు నేను పుట్టితిని.**

యేసు, తండ్రియైన దేవుని ద్వారా నేరుగా సృష్టించబడినవారు. ఆయన చూడలేని తండ్రియైన దేవుని స్వరూపం. యేసుక్రీస్తు ఒక్కరే దేవుని ప్రత్యక్ష ఏకైక సృష్టి; దేనినైనా సృష్టించడానికి ముందే యేసు దేవుని ద్వారా సృష్టించబడ్డారు. ఆయన పరిశుద్ధము చేయువాడు; పరిశుద్ధపరచబడు వారమైన మనము ఒక్కని మూలముగానే కలిగాము. సమస్తమును సృష్టించడానికి ముందే యేసు ఆదిగా సృష్టించబడ్డారు. దేవుని ద్వారా నిరంతరం అభిషేకించబడ్డారు. కాబట్టి, యేసు దేవుని ద్వారా సృష్టించబడినవారు.

## యేసు ఆది మరియు అంతము అయి ఉన్నారు

## ప్రకటన 22 : 13

**నేనే అల్ఫాయు ఓమెగయు, మొదటివాడను కడపటివాడను, ఆదియు అంతమునై యున్నాను.**

యేసుక్రీస్తు ఆది మరియు అంతము అయి ఉన్నారు. ఆయన పూర్వము ఉన్నవాడును, ఇప్పుడు ఉన్నవాడునై ఉన్నారు (**ప్రకటన 1:8, 11, 17; 2:8; 3:14; 21:6**). ఈ విధంగా యేసు ఆది మరియు అంతము కలవారని బైబిల్ వాక్యం చెబుతోంది. తండ్రియైన దేవుని మొదటి సృష్టి మరియు చివరి సృష్టి యేసు మాత్రమే. దీనినే నేను ఆదియు అంతమునై ఉన్నాను అని చెప్పారు. ఈ విధంగా యేసు ఆది మరియు అంతము కలిగి, ముగింపు లేనివారు. దీనినే అల్ఫాయు మరియు ఓమెగయు అని చెప్పారు. ఇంకా యేసు ఇదివరకే ఉన్నవాడును, అనువాడను, రాబోవువాడునై ఉన్నారు. కాబట్టి, యేసు వచ్చి కేవలం రెండు వేల ఏళ్లు మాత్రమే కాదు. సర్వ సృష్టి జరగక ముందే యేసు ఉన్నారు. అంతము అనే దానికి అర్థం, తండ్రి నేరుగా సృష్టించిన వాటిలో మొదటిది ఆయనే, చివరిది ఆయనే. వేరే దేనిని దేవుడు నేరుగా సృష్టించలేదు; యేసును మాత్రమే సృష్టించారు. కాబట్టి, యేసు దేవుని ద్వారా సృష్టించబడిన ఆది మరియు అంతము అయి ఉన్నారు.

## యేసు అబ్రాహాము కంటే ముందు ఉన్నవారు

**కొలొస్సయులకు 1 : 15**

**ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.**

**ప్రకటన 1 : 8**

**నేనే వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.**

**యోహాను 8 : 58**

**యేసు అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.**

దేవుని మొదటి సృష్టిగా ఉన్నవారు, భూమిని అంతటిని ఏలే రాజులకు రాజుగా రాబోతున్న యేసుక్రీస్తు సర్వశక్తిమంతుడైన ప్రభువుగా ఉన్నారు. ఆయన సమస్తము పుట్టకముందే ఉన్నారు. అందుకే, అబ్రాహాము పుట్టకముందే నేను ఉన్నాను అని చెప్పారు (**ఆదికాండము 18:1-3**). సుమారు 2000 సంవత్సరాల క్రితం యేసు శరీరధారిగా వెల్లడయ్యారు. అంతకుముందు యేసు దూతగా ఆత్మ శరీరంలో దేవుని పనులను చేస్తూ ఉండేవారు. అబ్రాహాము తన కుమారుని బలి ఇస్తున్నప్పుడు, నీవు దేవునికి భయపడుతున్నావని ఇప్పుడు తెలుసుకున్నానని చెప్పినది మన ప్రభువైన యేసుక్రీస్తే. ఆయనే అబ్రాహామును ఆశీర్వదించి ప్రమాణం చేసినవారు (**ఆదికాండము 22:11-18**). కాబట్టి, యేసు అబ్రాహాము పుట్టకముందే ఉన్నారు.

## యేసు పాత నిబంధనలో దూతగా ఉన్నారు

### నిర్గమకాండము 23 : 20 – 21

**20 ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి నేను సిద్ధపరచిన చోటుకు నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను.**

**21 ఆయన సన్నిధిని జాగ్రత్తగా నుండి ఆయన మాట వినవలెను. ఆయన కోపము రేపవద్దు; మీ అతిక్రమములను ఆయన పరిహరింపడు, నా నామము ఆయనకున్నది.**

ఇశ్రాయేలు ప్రజలను కనానుకు నడిపిస్తున్నప్పుడు, మోషేను చూచి దేవుడు చెప్పినది ఏంటంటే, నేను ఒక దూతను నీకు ముందు పంపుతున్నానని, అక్కడ ప్రభువైన యేసుక్రీస్తునే దూతగా చెబుతున్నారు. నా నామము ఆయనలో ఉన్నది అనేది యేసుక్రీస్తునే ఇక్కడ సూచిస్తుంది.

పాత నిబంధన కాలంలో మాట్లాడినది, దర్శనమిచ్చినది, కార్యములు చేసినది ఏదీ తండ్రియైన దేవుడు కాదు. అది ఆయన ద్వారా ఏర్పరచబడిన దూతలు. అందులో యేసు ప్రధాన దూతగా ఆనాడు ఉన్నారు; తండ్రి ఏమీ చేయలేదు. సమస్తమును తన కుమారుని చేతికి ఇచ్చి ఆయన విశ్రమించారు (**ఆదికాండము 2 : 2**). ఇశ్రాయేలీయులతో వెళ్ళిన ఆ బండ క్రీస్తే (**1 కొరింథీయులకు 10:4; యెషయా 63:9**).

**నిర్గమకాండము 3:2** వ వచనంలో యేసు దేవుని దూతగా పొద మధ్యలో మోషేకు దర్శనమిచ్చారు. **4, 5, 6 వచనాల** ప్రకారం తండ్రియైన దేవుని నామమున అక్కడ మాట్లాడినది ప్రభువైన యేసు, ప్రభువు దూతగా అక్కడ కనిపించారు. **1 యోహాను 4:12; యోహాను 5:37; యోహాను 1:18** వచనాల ఆధారంగా "దేవునిని ఎవ్వడూ ఎప్పుడూ చూడలేదు, తండ్రి రొమ్మున ఉన్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరిచారు." కావున, యేసుప్రభువే ప్రధాన దూతగా దేవుని సన్నిధిలో పనులు చేశారు. ఈ దూత కుమారుడిగా ఉండి ఉన్నారు; కానీ ఆయనకు పేరు కూడా ఇవ్వబడింది. అందుకే **సామెతలు 30:4** లో ఈ కుమారుని పేరు నీకు తెలిస్తే చెప్పు అని వ్రాయబడింది. కాబట్టి యేసు పాత నిబంధనలో దూతగా కార్యములు చేసినా, ఆయన దేవుని కుమారుడే.

## మోషేతో మాట్లాడింది యేసు

**నిర్గమకాండము 33 : 11**

**మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడునట్లు యెహోవా మోషేతో ముఖాముఖిగా మాటలాడుచుండెను....**

**సంఖ్యాకాండము 12 : 8**

## నేను గూఢభావములతో కాదు, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును; అతడు యెహోవా స్వరూపమును నిదానించి చూచును...

మోషేతో తండ్రియైన దేవుడు ముఖాముఖిగా మాట్లాడినట్లు బైబిల్ చెబుతున్నప్పుడు, దేవుడే మాట్లాడారని అనిపిస్తుంది. సీనాయి పర్వతం మీద మోషేతో మాట్లాడినది, ధర్మశాస్త్రము ఇచ్చినది దేవుడే అని వ్రాయబడి ఉంది. అలాంటప్పుడు యేసు దూతగా ఉండి కార్యములను జరిగించారని ఎలా అంగీకరించగలం? కానీ దేవుడు ఎవరితోనూ మాట్లాడలేదని, ఆయనను ఎవరూ చూసి బ్రతకలేరని బైబిల్ చెబుతున్నప్పుడు (**నిర్గమకాండము 33:20**), దీనిని మనం ఎలా అర్థం చేసుకోవాలి? **అపొస్తలుల కార్యములు 7:38** వ వచనంలో సీనాయి పర్వతం మీద మోషేతో దూతయే మాట్లాడారని ఈ వచనం ధ్రువీకరిస్తోంది. ఇంకా, ఈ ప్రజలను కనాను వైపు నడిపించినప్పుడు, ఆ బండను కొట్టినప్పుడు అక్కడి నుండి నీరు వచ్చింది, ఆ నీటిని వారు త్రాగారు (**నిర్గమకాండము 17:6**). మోషే కొట్టిన ఆ బండ క్రీస్తే అని బైబిల్ చెబుతోంది (**1 కొరింథీయులకు 10:4**). మోషేతో దేవుడు ముఖాముఖిగా మాట్లాడారు అంటే ఏంటంటే, ఆయన దేవునితో మాట్లాడలేదు, దేవుని స్వరూపమైన యేసుక్రీస్తుతోనే మాట్లాడారు (**2 కొరింథీయులకు 4:4**). కాబట్టి, మోషే దేవుని చూడలేదు, ఆయన అద్వితీయ కుమారున్ని దేవుని స్వరూపంలో ప్రభువైన యేసుగా చూశారు. ఇంత స్పష్టంగా దేవుడు స్వయంగా మాట్లాడకుండా, తన అద్వితీయ కుమారుని ద్వారానే కార్యములు జరిగించుచున్నారని మనం బైబిల్ వాక్యము ద్వారా ఎటువంటి సందేహం లేకుండా, ఆధారాలతో ధ్రువీకరిస్తున్నాము. కాబట్టి, పాత నిబంధనలో అన్ని చోట్లా దేవుడు స్వయంగా, నేరుగా కార్యములు జరిగించకుండా, తన కుమారుడే దూతగా

ఆత్మ శరీరంలో పనిచేశారని మనం చూస్తున్నాము. కాబట్టి, మోషేతో మాట్లాడినది, మోషే చూసినది తండ్రియైన దేవుని కాదు, యేసునే చూసి మాట్లాడారు.

## ప్రభువు దూత యొక్క నామము ఆశ్చర్యకరము

### న్యాయాధిపతులు 13 : 18

### (IRV) దానికి యెహోవా దూత "నా పేరెందుకు అడుగుతున్నావు? అది ఆశ్చర్యకరం" అన్నాడు.

సమ్సోను తండ్రియైన మానోహకు పిల్లలు లేని రోజుల్లో, ఒకరోజు యెహోవా దూత ఆయనను చూచి: నీవు ఒక కుమారుని కంటావు అని చెప్పినప్పుడు, మానోహ ఇవి జరిగినప్పుడు నేను నిన్ను ఘనపరచుటకు నీ నామము ఏమిటి అని అడగగా , సమ్సోను తల్లిదండ్రులకు ఆ దూత నా నామము 'ఆశ్చర్యకరుడు' అని చెప్పారు. అక్కడ జరిగిన దాని గురించి **న్యాయాధిపతులు 13:16-22** వచనాలలో చదివి తెలుసుకోవచ్చు. యెహోవా దూతను చూసిన మానోహ, మనం దేవుని ముఖాముఖిగా చూశాం కాబట్టి నిశ్చయంగా చనిపోతాం అని చెప్పారు. వారు దేవుని చూసి ఉంటే చనిపోయి ఉండేవారు, కానీ వారు చనిపోలేదు. కాబట్టి, అది దేవుని దూత అని ఆ తర్వాత తెలుసుకున్నారు. ఇక్కడ ఆ దూత తన నామమును **ఆశ్చర్యకరుడు** అని చెప్పారు. ఈ ఆశ్చర్యకరుడు ఎవరంటే ప్రభువైన యేసుక్రీస్తును సూచిస్తుంది.

### యెషయా 9 : 6

### ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు

**అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.**

యేసుక్రీస్తు జననం గురించి యెషయా ప్రవక్త ద్వారా యేసు నామములు కొన్ని చెప్పబడ్డాయి. అందులో ఒకటి ఆశ్చర్యకరుడు. కాబట్టి మానోహాతో మాట్లాడినది తండ్రియైన దేవుడు నేరుగా మాట్లాడలేదని, అది ఆయన రొమ్మున ఉన్న కుమారుడు దూతగా పనిచేస్తూ దేవుని వాక్యముగా ఉండి మాట్లాడి దేవుని వెల్లడి చేశారని ధ్రువీకరిస్తోంది. ఆయన నామము ఆశ్చర్యకరుడు; ఆయనే యేసుక్రీస్తు. ఈయనే ప్రభువు దూతగా ఆశ్చర్యకరునిగా కార్యములు చేశారు.

## తండ్రి – దేవుడు – యెహోవా – ఏలేవాడు

కింది పట్టిక:

| పదం | అర్థం |
|---|---|
| తండ్రి | **FATHER** నాన్న, జనకుడు. |
| దేవుడు | **LORD** బలవంతుడు, ఉన్నతమైనవాడు. |
| యెహోవా | కారణభూతుడు. |
| ఏలేవాడు | పరిపాలించువాడు (**RULER**). |

ఈ మాటల అర్థాలను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం వల్లే ఈ గందరగోళం ఏర్పడుతోంది. దేవుడు అనే పదం తండ్రియైన దేవుని మాత్రమే

కాకుండా, చాలా చోట్ల చాలామందిని సూచిస్తుంది. భూమి మీద అనేకమంది దేవుళ్ళు ఉన్నారు. **నిర్గమకాండము 4:16** లో మోషే అహరోనుకు దేవుడు అని , **నిర్గమకాండము 7:1** లో మోషే ఫరోకు దేవుడు అని చెప్పబడింది. **యోహాను 10:34-35** ప్రకారం దేవుని వాక్యమును పొందుకున్న వారు దేవుళ్ళు. **కీర్తనలు 8 2 : 6** లో మీరు దైవములు అని చెప్పబడింది. **హెబ్రీయులకు 1 : 8** లో యేసును దేవుడు అని చెప్పబడింది. **2 కొరింథీయులకు 4:4** లో సాతానును ఈ యుగ సంబంధమైన దేవుడు అని చెప్పబడింది. ఈ విధంగా, అనేకమందిని గురించి దేవుడు అని చెప్పబడి ఉండగా, దేవుడు అనే పదం తండ్రియైన దేవుని మాత్రమే సూచించకుండా, అది ఏ ప్రాతిపదికన చెప్పబడిందో దానికి తగినట్లుగా దాని అర్థం తీసుకోవాలి. కాబట్టి, యేసును దేవుడు అని చెప్పినంత మాత్రాన, దేవుడే యేసుక్రీస్తు అని అంగీకరించలేము. యేసు సృష్టించబడినవారు, ఆది మరియు అంతము కల ముగింపు లేనివారు. యేసు దేవుని అద్వితీయ కుమారుడు; పాత నిబంధన కాలంలో దూతగా పనిచేశారు. ఈ దూత రక్షకుడయ్యారు. యేసు దేవుని ద్వారా పంపబడినవారు; దేవుని కంటే చిన్నవారు. దేవుని ద్వారా అభిషేకించబడినవారు, ఈయన మధ్యవర్తి, న్యాయాధిపతి, సమస్తమును యేసు ద్వారా సృష్టించిన సృష్టికర్త. ఈ విధంగా యేసు తండ్రియైన ఏకైక దేవునికి సమస్తములో సమస్తముగా ఉన్నారు. ఈయన ఒక్కరే ప్రభువు. దేవుడు అంటే ఒక్కరే దేవుడు; ఆయన వల్లే అందరూ పుట్టారు. ఆయనను బైబిల్లో యెహోవా అని పేర్కొన్నారు. మిగిలిన వారు లోకంలో కన్న తండ్రి. సాతాను గుణలక్షణాలు కలవారికి సాతాను తండ్రిగా ఉన్నాడు **(యోహాను 8:44)**. దేవుడు అంటే తండ్రియైన దేవుని, యేసును మరియు ఆయన పిల్లలను సూచిస్తుంది. యెహోవా అనేది సమస్తానికి కారణమైన తండ్రిని సూచిస్తుంది. ఏలేవాడు అనేది తండ్రియైన

దేవుని, యేసుక్రీస్తును మరియు శారా అబ్రాహామును నా యజమానుడు అని కూడా పిలిచింది (1 పేతురు 3 : 6 ). ఇంకా అనేకులను కూడా ఇది సూచిస్తుంది. అలాగే ఇంకా అనేకమంది దేవుళ్ళు, అనేకమంది ప్రభువులు భూమి మీద ఉన్నారు. కాబట్టి, వీటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఎరిగి, దాని అర్థాన్ని గ్రహిస్తే, ఏకైక దేవుని గురించి, ఏకైక ప్రభువు గురించి ఈ గందరగోళం రాదు.

## యేసు దేవుని కుమారుడు

**యోహాను 1 : 18; 3 : 16;**

**...తండ్రి రొమ్మ్నననున్న అద్వితీయ కుమారుడె ఆయనను బయలు పరచెను.**

**...కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు..**

**రోమీయులకు 8 : 32**

**తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించినవాడు ...**

**కీర్తనలు 2 : 7**

**యెహోవా నాకీలాగు సెలవిచ్చెను నీవు నా కుమారుడవు నేడు నిన్ను కనియున్నాను...**

**హెబ్రీయులకు 1 : 5**

**ఏలయనగా నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కని యున్నాను అనియు,...**

యేసు దేవుని కుమారుడు, ఆయన దేవుని ద్వారా సృష్టించబడిన అద్వితీయ కుమారుడు అని అనేక వచనాలు మనకు ధ్రువీకరిస్తున్నాయి (**కీర్తనలు 89:27; యోహాను 6:69; 1:14; 1 థెస్సలొనీకయులకు 1:10; 1 కొరింథీయులకు 1:9; కొలొస్సయులకు 1:14; రోమీయులకు 8:29**). ఈ వచనాలన్నీ యేసు దేవుని కుమారుడే తప్ప ఆయన దేవుడు కాదని బైబిల్ స్పష్టంగా చెబుతోంది. కావున, యేసు దేవుని కుమారుడు.

## దూతగా ఉన్న యేసు రక్షకుడయ్యారు

### యోహాను 3 : 16 – 17

**16 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ**
**కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక**
**నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.**
**17 లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు**
**తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.**

దూతగా కార్యములు జరిగించుచున్న వారు, దేవుని ప్రణాళిక ప్రకారం దేవుని చిత్తమును నెరవేర్చడానికి, యేసు భూమికి రావడానికి తనను తాను అప్పగించుకున్నారు (**యెషయా 6:8-12**). దీని నిమిత్తం ఆయన మనిషిగా శరీరధారిగా పుడతారని **యెషయా 9:6** ప్రకారం యెషయా ప్రవక్త ద్వారా ముందుగానే ప్రకటించబడింది; దాని ఆధారంగా **లూకా 2:11** వ వచనం ప్రకారం యేసు రక్షకునిగా ఈ భూమి మీద జన్మించారు. **యోహాను 4:42; 12:47** ఈ వచనాల ప్రకారం యేసు లోక రక్షకునిగా వచ్చారు. ఈ విధంగా దేవుని అద్వితీయ కుమారుడు తన పనిని పాత నిబంధన కాలంలో ఒక దూతగా ఉండి జరిగించారు. ఈ దూతను రక్షకునిగా లోక ప్రజలను విడిపించడానికి, శరీరధారిగా, దూతల కంటే కొంచెం తక్కువవానిగా

చేయబడి మనిషిగా పంపారు (హెబ్రీయులకు 2:9). కాబట్టి, దూతగా కార్యములు జరిగించుచున్న యేసును, లోక ప్రజలను మరణము నుండి రక్షించే లోక రక్షకునిగా పంపారు. ఈ రక్షకుడే ప్రభువైన యేసుక్రీస్తు.

## యేసు దేవుని ద్వారా పంపబడ్డారు

**యోహాను 3 : 34; 5 : 37; 3 : 17; 13 : 16; 7 : 16; 5 : 24; 8 : 16; 17 : 25**

**దేవుడు తాను పంపినవానికి... ఆయన దేవుని మాటలే పలుకును.**
**నన్ను పంపిన తండ్రియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు;**
**లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని...**
**పంపబడినవాడు తన్ను పంపిన వానికంటె గొప్పవాడు కాడని...**
**నేను చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే.**
**నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు;**
**నేనును నన్ను పంపిన తండ్రియు కూడ నున్నాము**
**... నీవు నన్ను పంపితివని వీరెరిగి యున్నారు.**

**1 యోహాను 4 : 14**

**తండ్రి తన కుమారుని లోక రక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి, సాక్ష్యమిచ్చుచున్నాము.**

**యోహాను 5 : 23; 6 : 29,38,44; 8 : 18,26,29; 13 : 20; 15 : 21; 16 : 5**

యేసు దేవుని ద్వారా పంపబడినవారే అని బైబిల్ చెబుతోంది. ఇంకా యేసు మాట్లాడే మాటలన్నీ దేవునివి; ఆయన బోధ దేవునిది. ఆయన దగ్గర

ఉన్నవన్నీ దేవుని దగ్గర ఉన్నవే. దేనిని ఆయన సొంతంగా చేయరు; తండ్రికి ఉన్నవన్నీ క్రీస్తుకు ఇవ్వబడి ఉన్నాయి. ఇంకా దేవుడు ఆయనను లోకానికి పంపడానికి కారణం, ఆయన ద్వారా లోకం రక్షింపబడాలని. ఇందుకోసమే ఆయనను లోకానికి రక్షకునిగా పంపారు. యేసును గురించి తండ్రియే సాక్ష్యమిచ్చారు; ఇవన్నీ ఆయనను కలిగి ఉన్నవారు మాత్రమే ఎరుగుదురు. కావున, యేసు దేవుని ద్వారా పంపబడినవారు; దేవుడే యేసుగా రాలేదని బైబిల్ వాక్యముల ద్వారా స్థిరపడింది.

## యేసు తండ్రి కంటే చిన్నవారు

**యోహాను 14 : 28; 13 : 16 ; 10 : 29**

**...తండ్రి నాకంటె గొప్పవాడు ...**

**దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాడు, పంపబడినవాడు తన్ను పంపిన వానికంటె గొప్పవాడు కాడని ...**

**వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరి కంటె గొప్పవాడు ...**

**1 కొరింథీయులకు 15 : 28**

**సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును.**

యేసుక్రీస్తు తండ్రి కంటే చిన్నవారు. ఇంకా సమస్తమును యేసు పాదముల క్రింద లోబరచినవారు తండ్రియైన దేవుడు. సమస్తము తన పాదముల క్రింద లోబరచబడిందని ఆయన గర్వపడకుండా, సమస్తమును బాగు చేసే వరకు ఆయన పరిపాలించి, ఆ తర్వాత సమస్తమును మునుపటి స్థితికి తీసుకువచ్చి, తన పాదముల క్రింద సమస్తమును లోబరచినవానికి

యేసు లోబడి ఉంటారు. పంపబడిన యేసు, పంపినవాని కంటే చిన్నవారు. కావున, ఈ వచనముల ప్రకారం యేసుక్రీస్తు తండ్రి కంటే తక్కువవారని యేసు చెప్పినందున, యేసు తండ్రి కంటే చిన్నవారని బైబిల్ చెబుతోంది. కావున, యేసు దేవుడు కాదు. సమస్త అధికారము యేసు తండ్రి నుండి పొంది ఉన్నా, కొన్ని రహస్యములను యేసు భూమి మీద ఉన్నప్పుడు ఆయన ఎరిగి ఉండలేదు; దీని గురించి **మార్కు 13:32** వచనంలో "ఆ దినమును గురించియు ఆ గడియను గురించియు తండ్రి తప్ప ఎవరూ ఎరుగరు, పరలోకమందున్న దూతలును ఎరుగరు, కుమారుడును ఎరుగడు." ఈ వచనం ఆధారంగా యేసు తన రాకడను తండ్రి మాత్రమే ఎరుగుదురని, అది యేసుకు తెలియదని వచనం చెబుతోంది. కానీ, యేసు తన మొదటి రాకడలో సిలువలో మరణించి పునరుత్థానమైన తర్వాత **ప్రకటన 5:5** ప్రకారం ఆయన జయము పొంది, సమస్త అధికారమును పొంది ఉన్నారు. ఇప్పుడు యేసుకు మరుగైనది ఏదీ లేదు; ఈ విధంగా, యేసు తండ్రియైన దేవుని కంటే చిన్నవారని బైబిల్ వాక్యముల ద్వారా తెలుసుకున్నాము.

## యేసును దేవుడు అభిషేకించారు

**అపొస్తలుల కార్యములు 10 : 38; 4 : 28**

**దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను ...**

**నీవు అభిషేకించిన నీ పరిశుద్ధ సేవకుడైన యేసునకు విరోధముగా ...**

**హెబ్రీయులకు 1 : 9**

**...దేవుడు నీతోడి వారి కంటె నిన్ను హెచ్చించునట్లుగా ఆనందతైలముతో అభిషేకించెను.**

**లూకా 4 : 18**

**ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను ...**

తండ్రియైన దేవుడు తన అద్వితీయ కుమారుని ద్వారా కార్యములు జరిగించడానికి, ఆయన యేసును పరిశుద్ధాత్మ బలంతో సమస్తమును చేసి నెరవేర్చడానికి అభిషేకించి సమస్త అధికారమును ఆయనకు ఇచ్చారు. దేవుడు అలా చేసినందున మాత్రమే యేసు ఇన్ని కార్యములను చేయగలిగారు. సువార్త ప్రకటించడానికి అభిషేకించారు; దూతల కంటే ఆనందతైలముతో ఎక్కువగా అభిషేకించారు. కావున, ఈ మానవజాతి జీవమును పొందాలంటే యేసు ద్వారానే రావాలని దేవుడు ప్రణాళిక వేసి, యేసును మార్గముగా, సత్యముగా, జీవముగా చేశారు (**యోహాను 14:6**). ఆయన ద్వారా తప్ప ఎవరూ దేవుని వద్దకు వెళ్ళలేరని చెప్పబడింది. కావున, దేవుడు తన ప్రణాళికలను నెరవేర్చడానికి యేసును అభిషేకించారు.

## యేసు ద్వారానే రక్షణ

**అపొస్తలుల కార్యములు 4 : 12**

**మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.**

**1 యోహాను 4 : 14**

**తండ్రి తన కుమారుని లోక రక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి, సాక్ష్యమిచ్చుచున్నాము.**

**యోహాను 3 : 17 ; 4 : 42 ; 20 : 31**

**లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే...**

**... యీయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి.**

**యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను.**

## యోహాను 10:9; 1 తిమోతి 1:15

యేసు ద్వారా తప్ప మరెవరి ద్వారాను రక్షణ లేదు; మనం రక్షింపబడుటకు ఆయన నామమే తప్ప మరి ఏ నామము ఇవ్వబడలేదు. ఈ యేసు ద్వారానే లోకం రక్షింపబడుతుంది; ఆయనే లోక రక్షకుడు. యేసుక్రీస్తు ద్వారా మాత్రమే లోక మానవాళికి రక్షణ అని, లోకం రక్షింపబడటానికి మరి ఏ పేరూ ఇవ్వబడలేదని బైబిల్ చెప్పేంతగా, దేవుడు యేసు నామమును హెచ్చించి, ఆయన ద్వారా లోకం రక్షింపబడునట్లు దేవుడు తన శక్తితో, తన అద్వితీయ కుమారుని అభిషేకించారు. కాబట్టి, యేసు నామము ద్వారానే రక్షణ; దేవుడు తన ప్రణాళికను నెరవేర్చే ప్రభువుగా మార్చారు. ఈ ప్రభువైన యేసుక్రీస్తును దేవుని కుమారుడు అని విశ్వసిస్తేనే నిత్యజీవము పొందగలము. ఇంత గొప్పవారే మన ప్రభువైన యేసుక్రీస్తు; ఈ యేసును లోకానికి పంపి ప్రజలను రక్షించడం దేవుని చిత్తమై ఉన్నందున, యేసు ద్వారా మాత్రమే మానవాళికి రక్షణ.

## యేసు మనకు సహోదరుడు

**రోమీయులకు 8 : 29**

**ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, ...**

**హెబ్రీయులకు 2 : 11, 12, 17**

**11 పరిశుద్ధ పరచువారి కిని పరిశుద్ధపరచబడువారికిని అందరికి**

**ఒక్కటే మూలము. ఈ హేతువు చేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక**

**12 నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును అనెను.**

**17 కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమును గల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను.**

## మత్తయి 12:50 ; లూకా 8:21

తండ్రియైన దేవుడు, తన కుమారుడు అనేకమంది సహోదరులకు పెద్ద సహోదరుడిగా ఉండునట్లును, మనం కూడా ఆయన రూపములోనికి వచ్చునట్లును తన కుమారుని మనుష్య రూపంలో లోకానికి పంపారు. ఈ దేవుని కుమారుడు మరియు మనుష్యులు ఒకే దేవుని ద్వారా పుట్టారు కనుక, యేసు మనలను సహోదరుడు అని పిలవడానికి ఆయన సిగ్గుపడలేదు. అందుకే దేవునిని, ఆయన మహత్యాన్ని మనకు ప్రకటించేలా యేసుక్రీస్తు ద్వారా సువార్తను ఈ మానవాళికి ప్రకటించారు. ఈ సువార్త ద్వారా దేవుని చిత్తమును చేసేవారు యేసు సహోదరులు, సహోదరీలుగా ఉన్నారు. అది మాత్రమే కాకుండా, ప్రధాన యాజకుడిగా ఉండి మన పాపములను తొలగించే పని ఆయనకు ఇవ్వబడింది; కాబట్టి, ఆయన మనలను విడిపించడానికి విమోచన క్రయధనమై మనిషి అయ్యారు. మొత్తం మానవాళిని సృష్టించిన మన తండ్రియైన దేవుని జ్యేష్ఠ కుమారుడు యేసుక్రీస్తు, మనం ఆయన సహోదరులమని బైబిల్ చెబుతోంది. ఈ గొప్ప భాగ్యాన్ని పొందుకోవడానికి మొత్తం మానవాళి కోసం దేవుని ద్వారా

అభిషేకించబడినవారు మన ప్రభువైన యేసు. ఈ యేసు చెప్పిన సత్యము ప్రకారం తండ్రి చిత్తమును చేసేవాడు ఎవడో వాడే యేసుకు సహోదరుడు మరియు సహోదరి అయి ఉన్నారు. ఈ విధంగా, యేసు మన సహోదరుడు; తండ్రియైన దేవుడు మనందరికీ తండ్రి (**యోహాను 20:17**). కావున, మీలో ఎవరూ తండ్రి అని పిలవవద్దని **మత్తయి 23:9** చెబుతోంది. కాబట్టి, యేసును మరియు మనలను ఒకే నిజమైన దేవుడు సృష్టించారు; దేవుడు మనకు తండ్రి. యేసు మనకు పెద్ద సహోదరుడిగా మనలను తండ్రి స్థానం నుండి నడిపిస్తున్నారు; కావున, మనకు తండ్రి తండ్రియైన దేవుడే. యేసు మనకు సహోదరుడు.

## యేసుకు దేవుడు శిరస్సుగా ఉన్నారు

**1 కొరింథీయులకు 11 : 3; 3 : 23**

**ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను. మీరు క్రీస్తు వారు; క్రీస్తు దేవునివాడు.**

తండ్రియైన దేవుడు, క్రీస్తుకు శిరస్సుగా ఉన్నారు; క్రీస్తు పురుషునకు శిరస్సుగా ఉన్నారు. పురుషుడు స్త్రీకి శిరస్సుగా ఉన్నాడని బైబిల్ చెబుతోంది; తండ్రియైన దేవుడు సమస్తానికి శిరస్సుగా ఉన్నారు. క్రీస్తు, సంఘానికి శిరస్సుగా ఉన్నారు; ఇలా దేవుడు సమస్తమును ఒక క్రమమైన స్థితిలో ఉంచారు. ఈ విధంగా మనం క్రీస్తు వారము; క్రీస్తు దేవుని వాడు. కాబట్టి, క్రీస్తుకు దేవుడు శిరస్సుగా ఉన్నారు అనేది ఈ వచనం ద్వారా ధృవీకరించబడింది. కావున, యేసు మరియు దేవుడు ఒక్కరు కాదు; దేవుడు క్రీస్తుకు శిరస్సుగా ఉన్నారు. క్రీస్తు మనకు శిరస్సుగా ఉన్నారు.

## యేసును సజీవంగా లేపినది దేవుడే

**రోమీయులకు 10 : 9**

**అదేమనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు.**

లోక మానవాళి కోసం తన ప్రాణాన్ని సిలువలో అర్పించిన యేసును, మూడవ రోజున సమాధి నుండి సజీవంగా లేపినది తండ్రియైన దేవుడు. ఈ విధంగా, పునరుత్థానమైన యేసును దేవుడే లేపారని విశ్వసించేవాడే రక్షింపబడతాడని బైబిల్ చెబుతోంది. ఇంకా **రోమీయులకు 8:11; 4:24; అపొస్తలుల కార్యములు 2:32; 3:15, 26; 5:30.** ఈ వచనాలన్నీ యేసును దేవుడు మృతులలో నుండి లేపారని చెబుతున్నాయి. కాబట్టి, యేసు దేవుడై ఉండి తనంతటతాను లేచి రాలేదని మనం ముందుగా గ్రహించాలి. కానీ, తండ్రి తనను మూడవ రోజు సజీవంగా లేపుతారని **(హెబ్రీయులకు 5:7)** క్రీస్తు ఎరిగి ఉన్నందున, తన శిష్యులతో నేను మరణించి మూడవ రోజు సజీవంగా లేస్తాను అని చెప్పారు. ఈ యేసును మృతులలో నుండి దేవుడే లేపారు. యేసును దేవుడే మరణం నుండి లేపారని మనస్ఫూర్తిగా విశ్వసించి అంగీకరించని వాడు రక్షింపబడలేడని బైబిల్ చెప్పి ఉండగా, దేవుడే యేసుగా వచ్చి మరణించి ఆయనే పునరుత్థానమయ్యాడు అనేవారు నేను రక్షింపబడ్డాను అని చెప్పుకుంటూ తమ సొంత వస్త్రాలను ధరించుకొని, సొంత ఆహారాన్ని భుజించి, మా నింద తొలగిపోవడానికి నీ పేరు మాత్రం మాకు ఉండనిమ్మని చెప్పే స్త్రీ అనే అబద్ధపు సంఘమే అయి ఉన్నారు. వీరు దేవుని ద్వారా అంగీకరించబడని సంఘం **(యెషయా 4:1)**; వీరికి రక్షణ మార్గం తెలియదు. ఒకరు రక్షింపబడాలంటే యేసు, దేవుని కుమారుడు అని నోటితో మనస్ఫూర్తిగా చెప్పాలి. ఈ యేసును, తండ్రియైన దేవుడే ఆయనను మూడవ రోజు లేపారని మనస్ఫూర్తిగా విశ్వసించాలి. వీరే

రక్షింపబడతారే తప్ప యేసును చూసి ప్రభువా ప్రభువా అనేవాడు రక్షింపబడడు; వారిని చూసి అక్రమము చేయువారలారా అని యేసు చెబుతారు (**మత్తయి 7:21-23**). కాబట్టి, యేసును మృతులలో నుండి లేపినది దేవుడే; యేసు దేవుని ద్వారా మృతులలో నుండి లేపబడినవారు. దేవుడే, యేసుగా వచ్చారని మనసులో అనుకుంటూ, నోటితో దేవుడే యేసును మృతులలో నుండి లేపారని చెప్పేవాడు అబద్ధికుడు; అతనిలో సత్యము లేదు. వీరు దేవునికి మరియు యేసుకు ఉన్న వ్యత్యాసం తెలియని వారు; వీరు తమ నోటితో ప్రభువు దగ్గరకు వచ్చి పెదవులతో ఘనపరుస్తూ హృదయాన్ని దూరం చేసి మనుష్యుల బోధలకు భయపడేవారు (**యెషయా 29:13**).

## తండ్రి జీవము యేసుకు కూడా

### యోహాను 5 : 26

**తండ్రి యేలాగు తనంతట తానే జీవము గలవాడై యున్నాడో ఆలాగే కుమారుడును తనంతట తానే జీవము గలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను.**

యేసుక్రీస్తు, దేవునికి నమ్మకమైనవాడై దేవుని ప్రణాళికను ఏమాత్రం తప్పిపోకుండా చేసి నెరవేర్చి జయము పొందినందున, దేవుడు ఆయనను తనవలె తనంతట తాను జీవమును పొందునట్లు అనుగ్రహించారు. ఇంకా యేసుకు ప్రతి నామము కంటే పై నామమును ఇచ్చి, ఆకాశమందున్న వారిలోను భూమి మీద ఉన్న వారిలోను భూమి క్రింద ఉన్న వారిలోను ప్రతి మోకాలు ఆయన ముందు వంగునట్లు చేసి, సమస్తము కంటే ఎక్కువగా దేవుడు ఆయనను హెచ్చించి దేవునికి మహిమ కలుగునట్లు యేసు ప్రభువు అని అందరూ ఒప్పుకొనునట్లు ప్రతి నామము కంటే పై నామమును ఇచ్చారు

(ఫిలిప్పీయులకు 2:6-11). ఈ విధంగా, దేవుడు ఆయనను హెచ్చించి తనంతటన తాను జీవము కలవానిగా ఉండటానికి అనుగ్రహించారు; వీటిని యేసు తనంతటన తాను పొందలేదు; దేవుడే వాటిని యేసుకు ఇచ్చారు.

## యేసుక్రీస్తు మధ్యవర్తి

**1 తిమోతి 2 : 5**

**దేవునికిని నరులకును మధ్య వర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు.**

**గలతీయులకు 3 : 20**

**మధ్యవర్తి యొకనికి మధ్యవర్తి కాడు గాని దేవుడొక్కడే.**

దేవుడు ఒక్కడు, మధ్యవర్తియు ఒక్కడు; ఈ విధంగా, యేసు దేవునికిని మనుష్యులకును మధ్యవర్తిగా, మనకోసం దేవుని వద్ద విజ్ఞాపన చేసేవానిగాను, దేవుని వద్దకు చేరే భాగ్యాన్ని యేసు ద్వారా మొత్తం మానవాళి పొందింది. ఇలా ఉండగా లోక ప్రజలు పొందుకునే ఏమైన అయినా తండ్రియైన దేవుని నుండి యేసు ద్వారా వస్తున్నందున, దేవుడు మరియు యేసు మనకు ముఖ్యమైన వారు. ఏకైక నిజమైన దేవుని మరియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తును పరిశుద్ధ ఆత్మ సహాయంతో ఎరిగి నిత్యజీవమును పొందుకుంటాము. మధ్యవర్తి ఒక్కనికి సంబంధించినవాడు కాడు; దేవుడు ఒక్కడే.

## యేసు తండ్రికి ప్రార్థన చేశారు

**హెబ్రీయులకు 5 : 7**

**శరీరధారియై యున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను,**

## తన్ను మరణము నుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి,భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను.

యేసు భూమి మీద ఉన్న దినములలో మరణము నుండి తనను విడిపించమని తండ్రియైన దేవుని వైపు చూచి ప్రార్థన చేశారని చెప్పబడి ఉండగా, యేసు విన్నపాన్ని దేవుడు విని ఆయనను మృతులలో నుండి లేపారు. ఈ యేసు దేవునికి మరియు మనుష్యులకు మధ్య మధ్యవర్తిగా ఉన్నందున, మన విన్నపాలన్నీ యేసు ద్వారానే దేవునికి సమర్పించాలి **(యోహాను 14:13; 16:23; 11:22; 15:16; ఎఫెసీయులకు 3:14-15)**. యేసు కూడా తన విన్నపాన్ని దేవునికే సమర్పించారు; **మత్తయి 7:21** ప్రకారం యేసును చూచి: ప్రభువా ప్రభువా అని చెప్పేవాడు పరలోకము వెళ్లడు; తండ్రి చిత్తము చేసేవాడే పరలోకము వెళ్తాడు. ఈ విధంగా, అందరికీ మధ్యవర్తిగా యేసు మాత్రమే ఉన్నందున, మన కోసం ప్రార్థన చేయడానికి ఒక దూత గానీ, మరణించిన పరిశుద్ధుడు గానీ తండ్రికి విన్నపం చేయలేరు. దేవునికి, మనుష్యులకు మధ్యవర్తి యేసు మాత్రమే. దీనినే యేసు నేనే మార్గము, సత్యము, జీవమునై ఉన్నాను; నన్ను ఎరిగితేనే నా తండ్రిని కూడా ఎరుగుదురు అని చెప్పారు **(యోహాను 14:6-7)**. కాబట్టి, యేసు ద్వారా మాత్రమే ఒకడు తండ్రిని చేరే భాగ్యాన్ని పొందగలడు; కావున, యేసే మనిషికి దేవునికి మధ్యవర్తి; మనకు వేరే మధ్యవర్తి లేరు. యేసే మన కోసం దేవుని వద్ద విజ్ఞాపన చేసేవారుగా ఉన్నారు **(1 యోహాను 2:1)**.

## యేసు తీర్పు తీర్చువారు

### అపొస్తలుల కార్యములు 17 : 31

**ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతి ననుసరించి**

**భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు.**

క్రీస్తును, దేవుడు మృతులలో నుండి లేపి, తీర్పు తీర్చే పూర్తి అధికారమును యేసు చేతికి ఇచ్చారు. ఆయన లోకమునకు నీతిని బట్టి తీర్పు తీర్చును అని బైబిల్ చెబుతోంది. ఈ తీర్పు తీర్చే అధికారమును దేవుడు ఆయనకు ఇచ్చినా, నేను ఒంటరిగా దీనిని చేయను; నా తండ్రియు నేనును ఉన్నాము (**యోహాను 8:16**). ఒక్కటే అని ఉండటం అంటే, దేవుని మనసును ఎరిగి దాని ఆధారంగా మాత్రమే యేసు కార్యములు జరిగించుచున్నారు. తన మనసును ఆయన అనుసరించకుండా సమస్తము దేవుడు చెప్పినట్లే చేస్తున్నందున, నేనును తండ్రియును ఒక్కటే అన్నారు. ఈ విధంగా, ఏది చేసినా యేసు తన సొంతంగా చేయకుండా సమస్తమును జరిగించే దేవుని ప్రణాళిక ప్రకారం మాత్రమే చేయువానిగా ఉన్నారు. దీని నిమిత్తం దేవుడు నియమించిన మనుష్యుడైన యేసు ద్వారా తీర్పు తీర్చే పూర్తి అధికారమును ఆయనకు దేవుడు ఇచ్చారు (**యోహాను 9:39; 2 తిమోతి 4:1**).

## ఇద్దరినీ ఎరుగుటయే నిత్యజీవము

**యోహాను 17 : 3; 14 : 1**

**అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము.**

**... దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి.**

నిత్యజీవము పొందుకోవాలంటే, ఏకైక సత్య దేవుడైన తండ్రిని,

ఆయన పంపిన కుమారుడైన యేసుక్రీస్తును ఎరిగి ఉంటేనే నిత్యజీవము దొరుకుతుంది. ఒకరు నిత్యజీవము పొందడానికి తండ్రి నామమును, ఆయన కుమారుని నామమును ఎరుగకపోతే ప్రయోజనం ఏమీ లేదు. దేవుని యందును యేసు నందును విశ్వాసంగా ఉండాలి. ఒకడు నిత్యజీవము పొందాలంటే తండ్రిని కుమారుని నిశ్చయంగా ఎరిగి ఉండాలి; యేసు ద్వారా మాత్రమే ఒకరు నిత్యజీవమును పొందగలరు (**యోహాను 3:16**). దేవుడు మరియు యేసు ఒకే వ్యక్తి అయి ఉంటే దేవుని యందును, యేసు నందును విశ్వాసముగా ఉండాలని చెప్పవలసిన అవసరం లేదు. ఇంకా అద్వితీయ సత్య దేవుని మరియు ఆయన పంపిన యేసును ఎరుగాలని చెప్పవలసిన అవసరం లేదు. మనం ఒకరితో ఒకరం సహవాసము కలవారముగా ఉండునట్లు మన సహవాసము తండ్రితోను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతోను ఉండాలని **1 యోహాను 1:3** లో చెప్పబడి ఉంది. కానీ, మన సహవాసము వేరే ఎవరితో ఉండాలని బైబిల్ చెప్పలేదు; కాబట్టి దేవుడు ఒక్కడే; దేవునికి మనుష్యులకు మధ్యవర్తియు ఒక్కడే. కావున, ఈ ఇద్దరినీ ఎరిగి ఉంటేనే నిత్యజీవము; వీరిద్దరూ ఒక్కటే అనేవారికి నిత్యజీవము లేదు; కారణం ఇద్దరూ ఎవరనేది వారికి తెలియదు. తెలియని వారికి నిత్యజీవమునకు వెళ్లే మార్గం కూడా తెలియకుండా పోతుంది; కాబట్టి, దేవుని మరియు యేసును ఎరిగి వారితో సహవాసము కలిగి ఉన్నవారికే నిత్యజీవము.

## ➡ యేసు ద్వారా సమస్తము సృష్టించబడింది

### హెబ్రీయులకు 1 : 2

**... ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను.**

## కొలొస్సయులకు 1 : 16

**... సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను.**

## యోహాను 1 : 3

**కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.**

## 1 కొరింథీయులకు 8 : 6

**... మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము.**

తండ్రియైన దేవుడు యేసుక్రీస్తును తన సమస్తము మీద వారసునిగా ఉంచి, ఆయన ద్వారా లోకములను అందులో ఉన్నవాటన్నిటిని నిర్మించారు. సమస్తము ఆయన ద్వారాను ఆయన కొరకును సృష్టించబడింది; ఆయన లేకుండా మరెవరి ద్వారాను సృష్టించబడలేదు. ఇన్ని అత్యున్నతమైన తన సమస్త అధికారమును యేసుక్రీస్తుకు తండ్రియైన దేవుడు ఇచ్చారు. ఈ యేసును ఉపయోగించియే అండ పిండ బ్రహ్మాండములను నిర్మించారు; ఆయన ద్వారా మనము కూడా సృష్టించబడ్డాము. ఈ విధంగా, దేవుడు ఇచ్చిన అధికారము ద్వారా యేసు సమస్తమును సృష్టించిన సృష్టికర్తగా ఉన్నారు. ఆయన తనంతట తాను దేనినీ సృష్టించలేదు; సమస్తము దేవుని ఆజ్ఞ ప్రకారమే నిర్మించారు.

## దేవుడు మరియు యేసు ఒక్కరు కాదు

## యోహాను 8 : 16

**నేను ఒక్కడనైయుండక, నేనును నన్ను పంపిన తండ్రియు కూడ నున్నాము గనుక నేను తీర్పు తీర్చినను నా తీర్పు సత్యమే.**

ఈ వచనంలో నేనును తండ్రియును ఉన్నాము అని చెప్పబడి ఉంది; ఇక్కడ యేసు మరియు దేవుడు ఒకే వ్యక్తి కాదు. యేసు నన్ను పంపినవాడు దేవుడు అని చెప్పి ఉండగా, ఇద్దరు వ్యక్తులుగా ఉన్నామని చెప్పబడింది. నేనును తండ్రియును ఉన్నాము అనేది దేనిని సూచిస్తుంది అంటే, నేను నా ఇష్టప్రకారం కాదు, నన్ను పంపినవాని మనసులో నేను తీర్పు తీర్చుతున్నాను అని యేసు చెప్పారు. ఇదే నేనును తండ్రియును ఉన్నాము అనే మాట యొక్క అర్థం. కాబట్టి, యేసు మరియు తండ్రి ఒకే వ్యక్తి కాదు, ఇద్దరు అని ఈ వచనం చాలా స్పష్టంగా చెబుతోంది. తండ్రి మరియు యేసు ఒకే వ్యక్తి అయి ఉంటే, **యోహాను 17:11, 21** వచనాల ప్రకారం, వారును మనమును ఒక్కటిగా ఉండునట్లు యేసు ప్రార్థించిన మాటల ప్రకారం యేసు, దేవుడు మరియు మనం ఒకే వ్యక్తా? అలా ఉండటం సాధ్యం కాదు. ఇక్కడ చెప్పబడిన దాని అర్థం ఏంటంటే, ఒక్కటిగా ఉండటం అనేది, తండ్రి మనసు యేసులో ఉన్నట్లుగా, మన మనసు మరియు వారి మనసు మనలాగే ఒక్కటిగా ఉండునట్లు నీవు కాపాడుము అని ప్రార్థన చేశారు. ఇదే మనం ఒక్కటిగా ఉన్నట్లు వారును మనలో ఒక్కటిగా ఉండునట్లు అని ప్రార్థించిన దాని అర్థం. ఈ వచనంలో మనం ఒక్కటిగా ఉన్నట్లు, వారును మనలో ఒక్కటిగా ఉండునట్లు అని యేసు ప్రార్థించడాన్ని బట్టి తండ్రి మరియు యేసు మరియు మనం ఒకే వ్యక్తిగా ఉండలేదనేది నిజం. ఇంకా **యోహాను 10:38; 14:11** లో తండ్రియు నేనును ఒక్కటే అని చెప్పిన ఉద్దేశ్యం ఏంటంటే, నాటి యూదులు ధర్మశాస్త్రాన్ని అనుసరించేవారు; దేవుడు మాత్రమే వారికి తెలుసు. వారి మధ్యలో వారు ఎరుగని ఒకరు ఉన్నారని తెలియక యేసును అంగీకరించకుండా వారు తృణీకరించారు. దీనిని ఎరిగిన యేసు ఆయన నేను వేరెవరో కాదు. నేను తండ్రి వద్ద నుండి వచ్చాను. నేనును తండ్రియును ఒకే మనసులో ఉన్నాము అని వారు తండ్రి ఏ మనసులో ఉన్నారో అదే

మనసుతో నేను కూడా ఉన్నానని, యేసు ఎవరనేది వారు అర్థం చేసుకునేలా నేనును తండ్రియును ఒక్కటే అని చెప్పారే తప్ప, నేనే తండ్రిని అని యేసు ఎక్కడా చెప్పలేదు. నేడు దీనిని తప్పుగా అర్థం చేసుకునేలా చేసినవి మనుష్యుల బోధలే.

## తండ్రి – యేసు వ్యత్యాసాలు

ఇప్పుడు మనం, తండ్రియైన దేవునికి యేసుక్రీస్తుకు ఉన్న వ్యత్యాసాలు ఏమిటి మరియు దేవుడు అని యేసును గురించి చెప్పబడిన మాటలను, నేనును తండ్రియును ఒక్కటే అని చెప్పిన మాటల ప్రకారం చెప్పబడిన వాటిని, ఇద్దరూ ఒక్కటే అని వాదించే వచనాలను, ఇంకా యేసును దేవుడు అని చెప్పబడిన వచనాలను, నన్ను చూసినవాడు తండ్రిని చూశాడనే వచనాలను పెట్టుకొని, యేసు మరియు తండ్రి ఒక్కరే అని వాదిస్తుండటం మనం చూస్తున్నాము. కానీ, దీని గురించి బైబిల్ ఏం చెబుతోంది అనేదాన్ని బైబిల్ వాక్యముల ద్వారా పరిశోధించి చూద్దాం. ఇప్పుడు మనం తండ్రియైన దేవునికి ప్రభువైన యేసుక్రీస్తుకు ఉన్న వ్యత్యాసాలను చూద్దాం.

కింది పట్టిక:

| తండ్రియైన దేవుడు | యేసుక్రీస్తు |
|---|---|
| జీవమునిచ్చువాడు (కీర్తనలు 2:7) | జీవము పొందువాడు (యోహాను 5:26; 6:57) |
| రాజులకు రాజు (కీర్తనలు 95:3) | రాజకుమారుడు (మత్తయి 22:2) |

| తండ్రియైన దేవుడు | యేసుక్రీస్తు |
|---|---|
| తోటమాలి (**యోహాను 15:1**) | ద్రాక్షావల్లి (**యోహాను 15:1**) |
| యజమానుడు (**మలాకీ 1:6**) | సేవకుడు (**మత్తయి 20:28**) |
| న్యాయాధిపతి (**కీర్తనలు 50:6; 75:7**) | మధ్యవర్తి (**1 తిమోతి 2:6**) |
| అభిషేకం చేయువాడు (**హెబ్రీయులకు 1:9**) | అభిషేకం చేయబడినవాడు (**కీర్తనలు 2:6; లూకా 4:8**) |
| పరలోకంలో ఉండేవారు (**ప్రకటన 22:12**) | పరలోకం నుండి దిగివచ్చినవారు (**యోహాను 3:13**) |
| చావులేని వారు (**1 తిమోతి 6:16**) | అపరాధుల కోసం మరణించిన వారు (**రోమీయులకు 5:6**) |
| సర్వశక్తిమంతుడు (**ఆదికాండము 17:1**) | బలవంతుడైన దేవుడు (**యెషయా 9:6**) |
| ఎవరూ చూడని వారు (**యోహాను 1:18**) | కనిపించిన వారు (**యోహాను 6:36**) |
| లోబరచుకున్నవాడు (**1 కొరింథీయులకు 15:27**) | లోబడి ఉండువాడు (**1 కొరింథీయులకు 15:28**) |

| తండ్రియైన దేవుడు | యేసుక్రీస్తు |
| --- | --- |
| ఆదియు అంతములు లేనివారు (**కీర్తనలు 41:13; 90:2**) | ఆదియు అంతమునై ఉన్నవారు (**ప్రకటన 1:8, 11, 17**) |
| పోలిక లేనివారు (**యెషయా 40:18, 25**) | ప్రధాన దూత (**దానియేలు 12:1**) |
| పంపువారు (**యోహాను 3:17**) | పంపబడినవారు (**యోహాను 3:34**) |
| సజీవంగా లేపువారు (**హెబ్రీయులకు 5:7**) | సజీవంగా లేపబడినవారు (**రోమీయులకు 4:24**) |
| అందరికంటే గొప్పవారు (**యోహాను 10:29**) | తండ్రి కంటే చిన్నవారు (**యోహాను 14:28**) |
| హెచ్చించువారు (**ఫిలిప్పీయులకు 2:9**) | హెచ్చించబడినవారు (**ఫిలిప్పీయులకు 2:11**) |
| అధికారము ఇచ్చువారు (**ప్రకటన 2:26**) | అధికారము పొందువారు (**మత్తయి 28:18**) |
| సృష్టికర్త (**ఆదికాండము 1:1**) | సృష్టించబడినవారు (**కొలొస్సయులకు 1:15**) |

ఈ విధంగా, యేసు తండ్రికి లోబడి ఉన్నారు. యేసు వద్ద ఉన్నవన్నీ దేవుని ద్వారా ఇవ్వబడ్డాయి. కావున, యేసు మరియు దేవుడు ఒక్కరు కాదు; ఇద్దరు.

## ఇద్దరూ ఒక్కటే అనేవాడు అంత్య క్రీస్తు

**2 యోహాను 1 : 7 – 9**

**7 యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు అనేకులు లోకములో బయలుదేరి యున్నారు.**

**8 అట్టివాడే వంచకుడును క్రీస్తు విరోధియునై యున్నాడు. మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరు పూర్ణ ఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి.**

**9 క్రీస్తుబోధ యందు నిలిచియుండక దానిని విడిచి ముందునకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించు వాడు.**

శరీరధారియై వచ్చిన యేసును అంగీకరించని ఒకడు క్రీస్తు బోధను దాటి వెళ్తున్నాడు. అట్టివాడు వంచకుడును అంత్య క్రీస్తునై ఉన్నాడు; ఇతడు తండ్రిని, కుమారుని కలిగి ఉండడు. యేసే శరీరధారియై వచ్చాడని విశ్వసించాలి. కొత్త నిబంధన కాలంలో తండ్రియే, యేసుగా వచ్చాడని మనం అంటే, **1 యోహాను 4:12** లో మనుష్యులలో ఎవరూ చూడని దేవుడు ఎలా శరీరధారిగా రాగలడు? అలా ఒకడు చెబితే అతడే అంత్య క్రీస్తు; ఇలా చెప్పేవాడు తండ్రిని కుమారుని తిరస్కరిస్తున్నాడు ఎందుకంటే అతడు తండ్రిని ఎరుగడు, కుమారుని కూడా ఎరుగడు (**1 యోహాను 2:22-23**). తండ్రిని కుమారుని ఎరిగినవాడే నిత్యజీవము పొందుతాడని బైబిల్ చెబుతోంది (**యోహాను 17:3**). అట్టివానిని ఇంట్లోకి రానీయకూడదు,

శుభము అని కూడా చెప్పకూడదు. దానిని దాటి శుభము చెబితే అతని దుష్టకార్యములలో మనం కూడా పాలు పంచుకున్నట్లే; అట్టివారే అంత్య క్రీస్తు **(2 యోహాను 1:10-11)**. కావున, తండ్రి అద్వితీయ కుమారుడు పాత నిబంధన కాలంలో దూత అనే నామంతో కార్యములు జరిగించి, తగిన సమయంలో మనిషిని రక్షించడానికి యేసు అనే రక్షకుడయ్యారు. కావున శరీరధారియై వచ్చిన యేసును అంగీకరించని ఏ బోధ అయినా అంత్య క్రీస్తు బోధ **(1 యోహాను 4 : 2 - 3 )** అని బైబిల్ చెబుతోంది. తండ్రియే, కుమారుడిగా వచ్చాడనేవాడు అంత్య క్రీస్తు; కాబట్టి, మనం ఇప్పుడు ఏ బోధలో ఉన్నామో ఒకసారి ఆలోచించి చూద్దాం, దేవుడు ఎన్నడూ శరీరధారిగా రాలేదు.

## తండ్రియే, యేసు అయితే వచ్చే ప్రమాదం

తండ్రియైన దేవుడే మరియ గర్భంలో పుట్టి ఉంటే, ఆ రోజు నుండి ప్రసవించే రోజు వరకు సుమారు పది నెలలు ఈ లోకంలో దేవుడు లేకుండానా ఉన్నాడు? ఒక్క నిమిషం ఆలోచించి చూడండి. అండ పిండ బ్రహ్మాండములను నిర్మించి దానిని తన అదుపులో నడిపిస్తున్న తండ్రియైన దేవుడు కునుకడు నిద్ర పోడు **(కీర్తనలు 121:4)**. వాహనాన్ని నడుపుతున్న ఒకరు ఒక్క నిమిషం నిద్రపోతే దాని పర్యవసానం ఏంటో ఆలోచించి చూడండి. అంతరిక్ష మండలంలోను పాలపుంత మండలంలోను సర్వ లోకంలోను ఆయన సృష్టులు ఆయన చిత్తప్రకారం నడుస్తున్నప్పుడు, దానిని నడిపిస్తున్న ఈ తండ్రియైన దేవుడు మరియ గర్భంలో పిండముగా ఉంటే సుమారు పది నెలలు ఈ లోకంలో దేవుడు లేకుండా ఉన్నట్లే కదా భావించబడుతుంది. ఆ రోజుల్లో ఈ లోకం ఎవరి ద్వారా నడిచింది? కావున దేవుడే యేసుగా రావడానికి సాధ్యం లేదు. ఇంకా, "దేవుడు చావులేనివాడు" **(1 తిమోతి 6:16)** ఆయనకు ఆది లేదు, అంతము లేదు. ఈ దేవుడు

యేసుగా భూలోకానికి వచ్చి సిలువలో మరణించి మూడు రోజులు భూమిలో ఉంటే అప్పుడు చావులేని దేవుడు అనే వచనం అబద్ధమైపోతుంది కదా. సిలువలో మరణించిన యేసు దేవుడైతే, ఎవరిని చూసి నా దేవా నా దేవా ఎందుకు నన్ను చేయి విడిచావు అని పిలిచారు (**మార్కు 15:34**). ఇంకా ఆయన మరణించి మూడు రోజులు సమాధిలో ఉంటే ఆ మూడు రోజులు ఈ లోకం దేవుడు లేకుండా నడవగలదా?; దేవుడు మరణించి పోయాడా? కాబట్టి, ప్రియమైన వారలారా దీనిని కొంచెం ఆలోచించి చూడండి. తండ్రియైన దేవుడే రక్షకునిగా భూమికి వచ్చారనేది తప్పు. ఆయన మనుష్యుల మధ్య నివాసం చేయడు (**2 దినవృత్తాంతములు 6:18**). ఆయనను చూసినవారు బ్రతకలేరు (**నిర్గమకాండము 33:20**). కాబట్టి, దేవుడు యేసుగా వచ్చారనేది బైబిల్కు విరుద్ధం; కావున, తండ్రి భూమికి రాలేదు, ఆయన అద్వితీయ కుమారుడే రక్షకునిగా భూమికి వచ్చారు.

## యేసు భూమికి వచ్చిన విధానం

### యెషయా 6 : 8

**అప్పుడు నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమనగా**

దేవుడు తన ప్రజలను విడిపించడానికి ఎవరిని పంపిస్తాను, నా నిమిత్తం ఎవడు వెళ్తాడు అని పిలిచినప్పుడు, దేవుని కోసం పని చేస్తున్న యేసు నేను వెళ్తాను, నన్ను పంపుము అన్నారు. దాని ప్రకారం యేసు దేవుని ద్వారా భూమికి మనిషిగా పంపబడి వచ్చారు. ఈ విధంగా, భూమికి యేసుగా వచ్చినవారు తండ్రియైన దేవుని అద్వితీయ కుమారుడే అయి ఉన్నారు. దేవుని సృష్టికి ఆదిగా ఉన్న అద్వితీయ కుమారుడు పాత

నిబంధన కాలంలో దూత అనే నామంలోను కుమారుడిగా ఉన్నారు. ఆయన భూమికి మనిషిగా వచ్చినప్పుడు రక్షకుడు అనే నామంలోను పనిచేశారు. దీనిని మనం ఎలా అంగీకరించగలము అంటే **యెషయా 6:9-10** వచనాలలో చెప్పబడిన దాని ప్రాతిపదికన, యేసు తన పరిచర్య దినములలో ఈ ప్రజలు కళ్ళతో చూడకుండా చెవులతో విని గ్రహించకుండా ఉండటానికి, వారు గ్రహించి మారుమనస్సు పొందకుండా ఉండునట్లు యేసు ఉపమానములతోనే మాట్లాడారు (**మత్తయి 13:13-15**). ఇదే పాత నిబంధనలో పని చేస్తూ వచ్చిన యేసు భూమికి వచ్చి పనిచేశారనడానికి ఆధారము. ఈ విధంగా, దేవుని చిత్తమును నెరవేర్చడానికి యేసు మనస్ఫూర్తిగా తనను తాను అప్పగించుకొని ఈ భూమికి వచ్చారు. ఈ విధంగా, యేసుప్రభువే భూమికి వచ్చి దేవుని ప్రణాళికను పూర్తిగా నెరవేర్చారు.

## దేవుడు శరీరధారిగా రాలేదు

**1 తిమోతి 3 : 16**

**నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది; ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మవిషయమున నీతిపరుడని తీర్పునొందెను దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను.**

ఈ వచనంలో చెప్పబడినట్లు దేవుడు శరీరమందు ప్రత్యక్షమాయెను అని చెబితే అది తప్పు. ఎందుకంటే దేవుడే క్రీస్తుగా శరీరధారిగా వచ్చి చావులేని దేవుడు మరణించి ఉండలేదు; మరణించలేదంటే పునరుత్థానము చెందలేదు; క్రీస్తు పునరుత్థానము చెందలేదంటే మృతుల పునరుత్థానము

లేదు; మన విశ్వాసము, బోధ వ్యర్థము, నిత్యజీవము కూడా ఉండదు. కావున దేవుడు శరీరమందు రాలేదు. ఇంకా ఇంగ్లీష్ **"GOD WAS MANIFEST IN THE FLESH"** అంటే "దేవుడు శరీరమందు బయలుపరచబడ్డారు" అని ఉంది. అలాగైతే ఎవరు ఎవరి ద్వారా శరీరమందు బయలుపరచబడ్డారు? యేసుక్రీస్తు, తండ్రియైన దేవుని ద్వారా శరీరమందు బయలుపరచబడ్డారు.

యేసును కూడా దేవుడు అని చెప్పి ఉన్నారు కదా అని కొందరు అడగవచ్చు. యేసు కూడా ఒక దైవమే; దేవుడు అంటే బలవంతుడు అని అర్థం. ఆకాశమందును భూమి మీదను దేవతలు అనబడేవారు అనేకులు ఉన్నారు. ఉదాహరణకు, మోషేను అహరోనుకు మరియు ఫరోకు దేవుడు అని (**నిర్గమకాండము 4:16; 7:1**), బైబిల్ తెలిసిన వారిని దైవములు అని (**యోహాను 10:35**). సాతానును ఈ యుగ సంబంధమైన దేవుడు అని (**2 కొరింథీయులకు 4:4**) , యేసును కూడా దేవుడు అని (**హెబ్రీయులకు 1:8**) బైబిల్ చెబుతోంది. ఇలా అనేకమంది దైవములు ఉన్నా తండ్రియైన ఒక్కడే దేవుడు మనకున్నాడు (**1 కొరింథీయులకు 8:5-6**). అందుకే, బైబిల్ యేసును దేవుని కుమారుడు అని విశ్వసించాలని చెబుతుందే తప్ప దేవుడు అని విశ్వసించాలని చెప్పడం లేదు (**1 యోహాను 4:15; 5:5; మత్తయి 16:16**). ఇంకా దేవుడు శరీరమందు ప్రత్యక్షమాయెను అనే ఈ వచనంలో 'దేవుడు' అనే దానికి బదులుగా 'ఆయన' అని ప్రాచీన ప్రతులైన సినయాటిక్ లో ఉంది. ఇంకా సవరించిన అనువాదాల్లోను, క్యాథలిక్ అనువాదాల్లోను, మొఫాట్ అనువాదంలోను, ఎంఫాటిక్ డయాగ్లాట్ అనువాదంలోను 'దేవుడు' అనే పదానికి బదులుగా 'ఆయన' అనే అనువదించబడింది. కాబట్టి, ఆ వచనం యొక్క సరైన అనువాదం ఏంటంటే "ఆయన శరీరమందు బయలుపరచబడ్డారు" అనేదే. దీని నుండి యేసు దేవుని ద్వారా

శరీరమందు బయలుపరచబడ్డారని స్పష్టమవుతోంది. కావున దేవుడు శరీరమందు ప్రత్యక్షం కాలేదు.

## ఆ వాక్యము దైవమై ఉండెను

## యోహాను 1 : 1

**ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను.**

ఈ వచనంలో వాక్యము అనేది దేవుని వాక్యమైన యేసుక్రీస్తును సూచిస్తుంది (ప్రకటన 19:13; యోహాను 1:14). ఆ వాక్యము దైవమై ఉండెను అనే భాగాన్ని తీసుకొని క్రీస్తే దేవుడిగా ఉన్నాడని, దేవుడే క్రీస్తుగా శరీరధారిగా వచ్చాడని క్రైస్తవులు చెబుతున్నారు. ఆదియందు వాక్యము ఉండెను అనే భాగాన్ని ధ్యానించినప్పుడు వాక్యమునకు ఆది ఉంది, అంటే ప్రారంభం ఉంది అని తెలుస్తోంది. కానీ దేవునికి ప్రారంభం లేదు ఎందుకంటే ఆయన అనాది దేవుడు; కాబట్టి, వాక్యము అనేది తండ్రియైన దేవుని సూచించదు. ఆ వాక్యము దేవుని వద్ద ఉండెను అనే దానిలోని దేవుడు అనే పదానికి మరియు ఆ వాక్యము దైవమై ఉండెను అనే దానిలోని దైవము అనే పదానికి వ్యత్యాసమైన పదాలు గ్రీకు మూల బైబిల్లో ఇవ్వబడి ఉన్నాయి; ఈ వచనం యొక్క ఎంఫాటిక్ డయాగ్లాట్ అనువాదాన్ని కింద చూడవచ్చు. "In a beginning was the word, and the word was with the God and a god was the word."

కింది పట్టిక:

| గ్రీకు | ఆంగ్లం | అర్థం |
|---|---|---|
| Hotheos | The God | తండ్రియైన దేవుని సూచిస్తుంది |
| Theos | a god | యేసుక్రీస్తును సూచిస్తుంది |

దీని నుండి యేసే దేవుడు అని చెప్పలేమని స్పష్టమవుతోంది. ఎందుకంటే, యేసును ఒక దైవమని, అంటే ఆకాశమందును భూమి మీదను దేవతలు అనబడేవారిలో ఆయన కూడా ఒకరని బైబిల్ చెబుతోంది **(హెబ్రీయులకు 1:8)**. ఆ వాక్యము దైవమై ఉండెను అనేది సామాన్య అనువాదంలో "దైవ స్వభావము కలిగి ఉండెను" అని అనువదించబడింది. ఎలాగంటే, పాత నిబంధన అంతటా దేవుడు మాట్లాడినట్లుగానే అన్ని చోట్లా యేసు దేవుని మాటలే మాట్లాడారు; అందుకే, ఆ వాక్యము దైవమై ఉండెను అని సూచిస్తుంది. ఈ వాక్యము యేసే; కావున, దైవమై ఉండెను అనేది తండ్రియైన దేవుని సూచించదు, ఆయన స్వభావము గల యేసును సూచిస్తుంది.

## నన్ను చూసినవాడు తండ్రిని చూశాడు

### యోహాను 14 : 9

**యేసు ఫిలిప్పూ, నేనింత కాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు?**

ఈ వచనం ద్వారా తండ్రియైన దేవుడు మరియు యేసుక్రీస్తు ఒక్కటే అని చాలామంది క్రైస్తవులు చెబుతున్నారు; ఇది ఇతర బైబిల్ వచనాలతో పొంతన లేదు. ఎలాగంటే తండ్రియైన దేవుని ఎవరూ ఎన్నడూ చూడలేదు; చూసి ఏ మనిషి కూడా బ్రతకలేదు. ఆయన స్వరాన్ని ఎన్నడూ వినలేదు, ఆయన స్వరూపాన్ని ఎన్నడూ చూడలేదు అని బైబిల్ చెబుతోంది **(యోహాను 1:18; 1 యోహాను 4:12; నిర్గమకాండము 33:20; యోహాను 5:37)**. కానీ, యేసుక్రీస్తును ప్రజలు చూశారు, ఆయన స్వరాన్ని

విన్నారు అనేది మనకు స్పష్టంగా తెలుసు. అలాంటప్పుడు బైబిల్ వాక్యము విరుద్ధమైనదా? కాదు. దీని అర్థం ఏంటని చూసినప్పుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు అదృశ్యుడగు దేవుని స్వరూపియై ఉన్నారు. అంటే ఆయన స్వభావము యొక్క రూపమై ఉన్నారు (**కొలొస్సయులకు 1:15; 2 కొరింథీయులకు 4:4; హెబ్రీయులకు 1:3**). ఇలా యేసుక్రీస్తు దేవుని స్వభావము యొక్క రూపమై ఉన్నందున మాత్రమే "నన్ను చూసినవాడు తండ్రిని చూశాడు" అని చెప్పారు. కాబట్టి, నన్ను చూసినవాడు అనే మాట శరీర నేత్రాలతో చూడటం అనే అర్థాన్ని ఇవ్వదు, మనోనేత్రాలతో గుణము, స్వభావము వీటిని చూడటం అంటే 'ఎరుగుట' అనే అర్థాన్నే ఇస్తుంది; అంటే నన్ను ఎరిగినవాడు తండ్రిని ఎరుగును అని చెబుతున్నారు (**యోహాను 8:19**). కావున, ఈ వచనాన్ని పెట్టుకొని తండ్రి మరియు కుమారుడు ఒక్కటే అనడం తప్పుడు మానవ బోధ. **యోహాను 14:12** వ వచనంలో నేను నా తండ్రి యొద్దకు వెళ్తున్నాను అని చెప్పడాన్ని బట్టి తండ్రి వేరొకరు అని చూస్తున్నాము. యేసును చూసినవాడు తండ్రిని కూడా చూశాడు అనేది నాలో దేవుని కార్యములను చూశారు అని మాత్రమే చెప్పారు; కాబట్టి, యేసు దేవుడు కాదు; దేవుడు తండ్రి మరియు యేసు కుమారుడు.

## నేనును తండ్రియును ఒక్కటే

### యోహాను 10 : 30

**నేనును తండ్రియును ఏకమై యున్నామని వారితో చెప్పెను.**

నేనును తండ్రియును ఒక్కటే అనే వచనాన్ని పెట్టుకొని తండ్రి మరియు యేసు ఒకే వ్యక్తి అని అనుకుంటున్నారు. ఎలాగంటే తండ్రియే యేసు అని, యేసే తండ్రి అని నేటి క్రైస్తవులు నమ్ముతున్నారు. క్రీస్తు నేనే తండ్రిని అని చెప్పకుండా "నేనును తండ్రియును ఒక్కటే" అన్నారు. నేనును

తండ్రియును అని చెబుతున్నప్పుడే అది ఇద్దరు వ్యక్తులను సూచిస్తోందని మనం గమనించాలి. దీనిని వారు గమనించడం లేదు. నేనును నాతో తండ్రియును అని చెబుతున్నారే తప్ప నేనే తండ్రిని అని చెప్పలేదు. వీరు ఒక్కటి అని చెప్పేది త్రిత్వ బోధకుల నుండి వచ్చింది తప్ప బైబిల్లో ఎక్కడా అలా చెప్పబడలేదు. కాబట్టి "ఒక్కటే" అనే ఏకత్వాన్ని వివరించడానికే క్రీస్తు చెబుతున్నారు (**యోహాను 17:23**). అంటే శిష్యులు దేవుని పరిచర్య చేయడంలో ఒకే మనసు ఒకే ఆలోచన కలిగి ఉండాలని క్రీస్తు ప్రార్థిస్తున్నారు. అదేవిధంగా, తండ్రి మరియు కుమారుడు దైవ ప్రణాళికను నెరవేర్చడంలో ఒకే ఆలోచన ఒకే మనసు కలిగి ఉన్నారు. అంటే క్రీస్తు తన సొంత చిత్తముతో దేనినీ చేయకుండా దేవుని చిత్తము ప్రకారమే సమస్తమును నెరవేరుస్తున్నారు. ఇంకా **1 కొరింథీయులకు 3:5-8** లో నాటువాడును నీళ్లు పోయువాడును ఒక్కటే అనేదే దీని అర్థం. ఇంకా **మత్తయి 19:5-6; ఎఫెసీయులకు 5:31** ప్రకారం భార్యాభర్తలు ఏకశరీరమై ఉన్నారు. దీనిని బట్టి భార్యాభర్తలు ఒకే వ్యక్తి అనగలమా లేదా సమానం అనగలమా? అనలేము. దానిలాగే "నేనును తండ్రియును ఒక్కటే" అంటే ఇద్దరూ ఒకే వ్యక్తి అనో, సమానమైన వారు అనో అర్థం చేసుకోకుండా, రక్షణ ప్రణాళికలో ఇద్దరూ ఏకమనసు గలవారు అని మాత్రమే అర్థం చేసుకోవాలి. కాబట్టి, యేసు మరియు తండ్రి ఒకే మనసు గల ఇద్దరు వ్యక్తులు.

## బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి

### యెషయా ౯ : ౬

**ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి**

## సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.

ఈ వచనంలో బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి అని చెప్పబడింది కదా; కాబట్టి తండ్రియే బలవంతుడైన దేవునిగాను, నిత్యుడగు తండ్రిగాను ఉన్నారు. కానీ, ఈ వచనం తండ్రి గురించి చెప్పడం లేదు. ఈ వచనం యేసు జననం గురించి, ఆయనకు ఇవ్వబడిన నామములను సూచిస్తోంది. ఇందులో బలవంతుడైన దేవుడు అని ఉన్నందున ఆయనే తండ్రియైన దేవుడు అని చెబుతున్నారు. కానీ ఈ "బలవంతుడైన దేవుడు" అనేది దూతగా పనిచేస్తున్న తన అద్వితీయ కుమారుని ద్వారా ఆయన తన ప్రణాళికలను నెరవేర్చడానికి తండ్రియైన దేవుడు తన శక్తిని యేసుక్రీస్తుకు ఇచ్చిన దానిని సూచిస్తుంది (**2 పేతురు 1:16; లూకా 9:28; 24:30**). "నిత్యుడగు తండ్రి" అనేది ఏంటంటే పాపంలోను, మరణంలోను నశించిపోతున్న మానవాళిని రక్షించి నిత్యజీవమునకు తీసుకువెళ్లే బాధ్యతను తండ్రియైన దేవుడు తన కుమారునికి ఇచ్చి, ఆయన ఆజ్ఞలను తండ్రి స్థానం నుండి చేయడాన్ని సూచిస్తుంది (**యోహాను 5:24; 10:28; యూదా 1 : 2 1** ). అందుకే, మానవాళిని నిత్యజీవములోకి నడిపించే నిత్యుడగు తండ్రి అని చెప్పబడింది. తండ్రి అని వ్రాసి ఉంటే అది తండ్రిని సూచించదు, దేవుడు అని వ్రాసి ఉంటే అది తండ్రియైన దేవుని మాత్రమే సూచించదు.

ఈ వచనం దేవుని ప్రణాళికను నెరవేర్చడానికి దూత నామంతో పనిచేసిన యేసు, మానవాళిని రక్షించే రక్షకుడిగా శరీరధారిగా వచ్చి చేయబోయే కార్యాలను ఆయన నామముగా ఇక్కడ చెప్పబడింది. కాబట్టి, తండ్రి శరీరధారిగా రాలేదు, ఆయన అద్వితీయ కుమారుడే శరీరమందు ప్రత్యక్షమయ్యారు అనేది స్పష్టమవుతోంది. తండ్రియైన దేవుడు తన

కుమారుడైన యేసుకు తన ప్రణాళికలను నెరవేర్చే అధికారమును శక్తిగా ఇచ్చారు అనేదే బలవంతుడైన దేవుడు. నిత్యజీవమునకు నడిపించే అధికారమును యేసుకు ఇచ్చింది నిత్యజీవపు తండ్రిగా యేసు తండ్రి స్థానంలో పనిచేయడమే నిత్యుడగు తండ్రి అని యేసు నామము చిత్రించబడింది. కాబట్టి, నిత్యుడగు దేవుడు, నిత్యుడగు తండ్రి అనే ఈ నామము యేసు క్రీస్తుకు ఇవ్వబడినదే తప్ప తండ్రిని గురించి ఇక్కడ చెప్పలేదు.

## ➡ యేసు దేవునికి సమానుడు కాదు

### ఫిలిప్పీయులకు 2 : 6

### ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని

"దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు" అనే ఈ మాటలను పెట్టుకొని యేసు దేవునికి సమానుడు అని కొందరు చెబుతున్నారు; ఇది కూడా తప్పుడు బోధ. యేసుక్రీస్తు దేవుడిగా గానీ లేదా దేవునికి సమానుడిగా గానీ ఉండటం నిజమైతే "విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు" అని చెప్పవలసిన అవసరం లేదు. ఆ వచనాన్ని లోతుగా ఆలోచిస్తే యేసుక్రీస్తు దేవునికి సమానుడు కాదని స్పష్టమవుతుంది. ఇంకా King James Version అనువాదంలో పొరపాటు ఉందని మనం తెలుసుకోవాలి; ఈ వచనం యొక్క ఇతర భాషా అనువాదాల నుండి , దేవునితో సమానంగా ఉండటం యెంచుకోదగినది కాదని, ఆయన యెంచుకొని దేవునితో సమానంగా ఉండాలని కోరుకోలేదని తెలుసుకుంటున్నాము. అంటే ఈ వచనం యొక్క

అర్థం ఏంటంటే "లూసిఫర్" తాను దేవునితో సమానం కావాలని అనుకున్నట్లుగా, ప్రభువైన యేసుక్రీస్తు దేవుని స్వరూపమును కలిగి ఉన్నప్పటికీ దేవునికి సమానం కావాలని అనుకోకుండా తనను తాను రిక్తునిగా చేసుకొని దాసుని రూపము ధరించి మనుష్యుల పోలికగా జన్మించారు అనేదే. పైన చెప్పబడిన వాటి నుండి యేసుక్రీస్తు తండ్రియైన దేవుని ద్వారా సృష్టించబడినవారని, క్రీస్తు తండ్రికి సమానుడు కాదని, ఎల్లప్పుడూ క్రీస్తు దేవునికి లోబడి ఉంటారని తెలుసుకుంటున్నాము.

## దేవుడే యేసును దేవుడు అన్నారు

### హెబ్రీయులకు 1 : 8 – 9

**8 గాని తన కుమారుని గూర్చియైతే దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది; నీ రాజదండము న్యాయార్థమయినది.**
**9 నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి అందుచేత దేవుడు నీతోడి వారికంటె నిన్ను హెచ్చించునట్లుగా ఆనందతైలముతో అభిషేకించెను.**

తండ్రియైన దేవుడే కుమారుడైన యేసును దేవుడు అన్నారు. ఎందుకంటే యేసుకు ఇవ్వబడిన పనిని దేవుని మనసుతో దేవుని లాగే చేసి నెరవేర్చినందున, దేవుడు ఆయనను చూచి నీవు అక్రమమును ద్వేషించి నీతిని ప్రేమించావని చెప్పి, ఆయన తోటివారి కంటే యేసును మాత్రమే ఆనందతైలముతో అభిషేకించి దేవుని స్థితికి యేసును హెచ్చించినది తండ్రియైన దేవుడే. కాబట్టి, యేసు తండ్రియైన దేవుని తర్వాత రెండవ స్థానానికి పరలోకంలో హెచ్చించబడ్డారు. నీ తోటివారి కంటే అనేది ఇతర దూతలందరి కంటే ప్రధాన దూతగా ఉన్న యేసు మాత్రమే గొప్ప నామాన్ని

పొందారు. దీనివల్ల ఇక్కడ దేవా అని చెప్పబడినందున తండ్రియైన దేవుడు మరియు ఆయన ద్వారా హెచ్చించబడిన కుమారుడైన దేవుడు ఒక్కరు కాదు, ఇద్దరు. దేవుడే అన్నందున యేసు తండ్రియైన దేవుడు కాలేడు; దానిని ఆయన విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు (**ఫిలిప్పీయులకు 2:6**). కాబట్టి, దేవుడు అనేది యేసును సూచిస్తుందే తప్ప తండ్రియైన దేవుని ఇక్కడ సూచించడం లేదు. హెబ్రీయులలో చెప్పబడిన ఈ వచనం ఇదివరకే ప్రవచనంగా చెప్పబడింది; యేసు ఈ వచనం ప్రకారం హెచ్చించబడి దేవుని ద్వారా పొగడబడతారని దేవుడు **కీర్తనలు 45:6-7** లో చెప్పారు.

## యేసు తనను తాను దేవుడు అని చెప్పుకోలేదు

ఇయేసు తనను తాను దేవుడు అని బైబిల్లో ఎక్కడా చెప్పుకోలేదు. యేసే దేవుడిగాను, ఆయనే తండ్రిగాను ఉండి ఉంటే ఆ తర్వాత ఎందుకు ఆయన దాని గురించి చెప్పలేదు? ఎందుకు ఈ గందరగోళపు త్రిత్వ బోధలు? ఎప్పుడూ అన్ని చోట్లా క్రీస్తు మాట్లాడుతున్నప్పుడు తన తండ్రి తనకంటే గొప్పవాడు అనే తెలియజేశారు. దీనిని కింది వచనాలలో చూద్దాం.

కింది పట్టిక:

| వచనం | బోధ |
|---|---|
| **యోహాను 6:57** | సజీవుడగు తండ్రి నన్ను పంపెను, నేను తండ్రి మూలముగా జీవించుచున్నాను. |
| **యోహాను 7:16** | నా బోధ నాది కాదు, అది నన్ను పంపినవానిదే. |

| వచనం | బోధ |
|---|---|
| **యోహాను 5:22** | తండ్రి ఎవరికీ తీర్పు తీర్చడు కానీ తీర్పు తీర్చే పూర్తి అధికారమును కుమారునికి అప్పగించెను. |
| **లూకా 22:29** | నా తండ్రి నాకు ఒక రాజ్యమును ఎలాగు నియమించెనో అలాగే నేనును మీకు నియమించుచున్నాను. |
| **మత్తయి 28:18** | పరలోకమందును భూమి మీదను సమస్త అధికారము నాకు ఇవ్వబడియున్నది. |
| **1 యోహాను 4:10** | మనం దేవుని ప్రేమించామని కాదు కానీ ఆయనే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తముగా తన కుమారుని పంపెను. |

యేసు, తండ్రియైన దేవుని ద్వారా జీవిస్తున్నానని, నా మాట దేవునిదని, సమస్త అధికారమును దేవుడే నాకు ఇచ్చారని, దేవుడే నాకు ఒక రాజ్యాన్ని నియమించారని, పాప ప్రాయశ్చిత్తం చేసే బలిగా నన్ను ఆయన భూమికి పంపారని చెప్పారే తప్ప నేనే దేవుడిని అని యేసు ఎక్కడా చెప్పలేదు. యేసు వద్ద ఉన్న సమస్త అధికారము, శక్తి, మహిమ, ప్రేమ, కనికరము అన్నీ దేవునివే అయినందున యేసు దేవుడు కాదు, ఆయన దేవుని కుమారుడు. ఇంకా **హెబ్రీయులకు 7 : 7** ప్రకారం గొప్పవాడు చిన్నవానిని ఆశీర్వదిస్తాడు అన్నట్లుగా, గొప్పవాడైన దేవుడు తన

కుమారుడైన చిన్నవాడైన యేసును ఆశీర్వదించారు; కావున, యేసు దేవుడు కాదు. ఆయన తనను తాను దేవుడు అని చెప్పుకోలేదు.

## యేసు దూతల కంటే ఎక్కువగా హెచ్చించబడ్డారు

### హెబ్రీయులకు 1 : 4 – 13

**... దేవదూతల కంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను. ఏలయనగా నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కని యున్నాను అనియు, ఇదియుగాక నేను ఆయనకు తండ్రినైయుందును, ఆయన నాకు కుమారుడైయుండును అనియు ఆ దూతలలో ఎవనితోనైన ఎప్పుడైనను చెప్పెనా? మరియు ఆయన భూలోకమునకు ఆది సంభూతుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు. తన దూతలను వాయువులుగాను తన సేవకులను అగ్ని జ్వాలలుగాను చేసికొనువాడు అని తన దూతలనుగూర్చి చెప్పుచున్నాడు ......**

పాత నిబంధనలో దూతగా పనిచేసిన వారు లోక ప్రజల పాపములను రక్షించడానికి కుమారుడిగా భూమి మీద ప్రత్యక్షమయ్యారు. ఈయనకు దేవుడు దూతల కంటే పై నామమును ఇచ్చారు; ఆ మేరకు ఆయన గొప్పవారయ్యారు. ఎలాగంటే యేసు రక్షకునిగా భూమి మీద జన్మించినప్పుడు దూతలందరూ ఆయనకు నమస్కారము చేసేలా చేసి దేవుడు ఆయనను మహిమపరిచారు. ఏ ఉద్దేశ్యం కోసం దేవుడు ఆయనను ఈ లోకానికి పంపారో ఆ ఉద్దేశ్యాన్ని దేవుని చిత్తప్రకారం అలాగే చేసి

ముగించారు. అందుకే దేవుడు ఆయనకు నిరంతరం ఏలేలా ఒక సింహాసనాన్ని నియమించారు; ఆయన పరిపాలన దేవుని నీతి గల పరిపాలనగా ఉంటుంది. దేవుడు ఆయనను ఆనందతైలముతో అభిషేకించారు. ఈ యేసు ద్వారా దేవుడు భూమిని నిర్మించారు; ఆకాశములు ఆయన చేతి పనులై ఉన్నాయి. యేసు ఎన్నడూ మార్పు లేనివానిగా ఉన్నారని, ఈయన ద్వారా శత్రువులను తన పాదముల క్రింద ఉంచే వరకు తనతో ఉండటానికి యేసు ఒక్కరికే కృప చూపారు. ఈ మహిమ వేరే ఏ దూతకు ఇవ్వలేదు; ఈ దూతలందరూ పరిచారక ఆత్మలై ఉన్నారు. ఈ విధంగా దూతగా ఉన్న యేసు రక్షకునిగా వెల్లడయ్యారు; రక్షకుడైన యేసు రాజుగా మార్చబడ్డారు. రాజైన యేసును దేవునితో సమానమైనవానిగా అందరికంటే ఎక్కువగా హెచ్చించారు; కానీ యేసు దేవునికి లోబడి ఉంటారు.

## ➡ యేసు శ్రమల ద్వారా సంపూర్ణుడయ్యారు

**హెబ్రీయులకు 2 : 10**

**ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవని వలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును.**

తండ్రియైన దేవుని మొదటి సృష్టియు చివరి సృష్టియు యేసే (**ప్రకటన 1:8**). ఈయన ద్వారాను ఈయన కొరకును పరలోకమందున్నవి భూలోకమందున్నవి మన కంటికి కనిపించేవి కనిపించనివి అధికారము శక్తి పరిపాలన అన్నీ యేసు ద్వారా సృష్టించబడ్డాయి (**కొలొస్సయులకు 1:16**). ఈ యేసు పాత నిబంధనలో దేవుని కుమారుడిగా ఉన్నారు

(**సామెతలు 30:4**). ఈ కుమారుడు దేవుని పనులను ప్రధాన దూత అనే నామంలో ఉండి చేశారు (**1 కొరింథీయులకు 10:4**). దూతగా ఉన్న యేసు రక్షకునిగా భూమికి వచ్చారు (**లూకా 2:11**). రక్షకునిగా వచ్చినవారు తనను తాను సిలువ మరణానికి అప్పగించుకున్నారు (**ఫిలిప్పీయులకు 2:6-8**).

ఇలా తనను తాను మరణం వరకు తగ్గించుకున్న యేసును దేవుడు సమస్తము కంటే ఎక్కువగా హెచ్చించి, యేసు నామమున ఆకాశమందున్న వారు భూమి మీద ఉన్న వారు భూమి క్రింద ఉన్న వారందరి మోకాలు వంగునట్లు చేసి, తండ్రియైన దేవునికి మహిమ కలుగునట్లు అందరూ ఆయనను మహిమపరిచేలా సమస్తము కంటే పై నామమును యేసుకు ఇచ్చారు (**ఫిలిప్పీయులకు 2:9-11**). ఈ విధంగా యేసు తన కోసము తన ద్వారా సమస్తమును నిర్మించి అనేకమంది పిల్లలను ఈ మహిమలోకి తీసుకురావడానికి యేసు అనే రక్షకుని శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయడం దేవునికి చిత్తమై ఉండింది. ఇలా యేసు శ్రమల మార్గం ద్వారా తన కార్యములను ముగించి జయము పొంది సంపూర్ణుడయ్యారు. దేవుని ఏకైక కుమారుడిగా ఉన్న యేసు ద్వారా లోకములను నిర్మించి ఈ యేసును దేవుడు భూమికి ప్రధాన దూతగా, లోక ప్రజలను విడిపించే రక్షకునిగా పంపి ఆయనను దాసుని రూపము ధరించేలా చేసి శ్రమలలో సంపూర్ణునిగా చేసి సిలువలో మరణించి విజయం సాధించిన యేసుకు దేవునితో ఉండటానికి సింహాసనాన్ని ఇచ్చి సమస్తము కంటే ఎక్కువగా ఉన్నత స్థానం లో కూర్చోబెట్టారు. ఈ యేసు ఒక్కరే పరలోకం నుండి దిగివచ్చినవారును పరలోకమునకు వెళ్లినవారును అయి ఉన్నారు. ఇలా పరలోకంలో ఉన్న యేసును భూమికి పంపి మానవాళి కోల్పోయిన నిత్యజీవమును తిరిగి పొందుకోవడానికి యేసు శ్రమపడవలసి వచ్చింది. ఇదియే యేసు నడిచి

వచ్చిన మార్గం; కావున, **నిత్యజీవమును పొందుకోవడానికి అద్వితీయ సత్య దేవుని మరియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తును ఎరిగి ఉందాం.**

-o-

## త్రిత్వము - తండ్రి

ఇప్పుడు మనం త్రిత్వము అనే పాఠంలో

- ✓తండ్రి అయిన దేవుడు ఎవరు?
- ✓దేవుడిని చూడగలమా? దేవునికి
- ✓ఆది అంతము ఉన్నాయా?
- ✓దేవునికి మరణం ఉందా?
- ✓దేవునికి మరియు యేసుకి ఉన్న సంబంధం ఏమిటి?
- ✓దేవునికి మరియు మనకు ఉన్న సంబంధం ఏమిటి?
- ✓దేవుడు నివసించే స్థలం ఏది?
- ✓దేవునికి నామము ఉందా?

ఇటువంటి ప్రశ్నలకు బైబిల్ వాక్యాల ఆధారంగా త్రిత్వము అనే పాఠంలో తండ్రి అనే శీర్షిక కింద వివరంగా పరిశీలిద్దాం.

**ఎఫెసీయులకు 4:6** - అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే.

**1 కొరింథీయులకు 12:6** - అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే.

**మార్కు 10:18** - దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు.

**మలాకీ 2:10** - మనకందరికి తండ్రియొక్కడే కాదా? ఒక్కదేవుడే మనలను

**ద్వితీయోపదేశకాండము 32:39** - ఇదిగో నేను నేనే దేవుడను నేను తప్ప వేరొక దేవుడు లేడు

**కీర్తనలు 136:4** - ఆయన ఒక్కడే మహాశ్చర్యకార్యములు చేయువాడు

**యిర్మీయా 10:10** - యెహోవాయే నిజమైన దేవుడు, ఆయనే జీవముగల దేవుడు, సదాకాలము ఆయనే రాజు,...

**యెషయా 45:5** - నేను యెహోవాను, మరి ఏ దేవుడును లేడు నేను తప్ప ఏ దేవుడును లేడు.

**1 తిమోతి 2:5** - దేవుడొక్కడే, ...

తండ్రి అయిన దేవుడు ఒక్కడే. అన్నిటిని జరిగించు దేవుడు కూడా ఒక్కడే. ఆయన ఒక్కడే మంచివాడు. ఆయన అన్నిటిని సృష్టించినవాడు. ఆయన తప్ప వేరొకరు లేరు. ఒక్కడుగా గొప్ప అద్భుతాలు చేయువాడు. నిజమైన దేవుడు, నిత్య తండ్రి అయిన దేవుడు తప్ప వేరొక దేవుడు లేడు. ఈ విధంగా చెప్పబడిన వాక్యాలన్నీ, ముగ్గురిలో ఒక దేవుడు కాకుండా, ఒక్కడుగా ఉన్న అద్వితీయ సత్య దేవుడు అని తెలియజేస్తున్నాయి. ఒకే దేవుడు మాత్రమే ఉన్నారని, ఆయన తప్ప వేరొకరు లేరని బైబిల్ చెబుతుంటే, నేటి క్రైస్తవులు ముగ్గురు ఉన్నారని చెప్పడం బైబిల్ అంగీకరించని బోధ. ఇవి బైబిల్ బోధలు కావు, అవి మనుష్యుల బోధలు. బైబిల్ ఒకే దేవుడు అని చెబుతుండగా, మనకు ఒకే దేవుడు మాత్రమే ఉన్నారని ఈ వాక్యాలన్నీ ధృవీకరిస్తున్నాయి.

## దేవుడు ఆది అంతము లేనివాడు

### కీర్తనలు 90 : 2; 41 : 13; 93 : 2

**పర్వతములు పుట్టక మునుపు భూమిని లోకమును నీవు పుట్టింపక**

## మునుపు యుగయుగములు నీవే దేవుడవు

**ఇశ్రాయేలు దేవుడైన యెహోవా శాశ్వతకాలము నుండి శాశ్వతకాలము వరకు స్తుతింపబడును గాక. ఆమేన్. ఆమేన్. పురాతనకాలమునుండి నీ సింహాసనము స్థిరమాయెను సదాకాలము ఉన్నవాడవు నీవే**

తండ్రి అయిన దేవుడు అండ పిండ బ్రహ్మాండాలను సృష్టించక మునుపు, ప్రారంభం లేనివాడై ఎల్లప్పుడూ అనాదిగా దేవుడై ఉన్నాడు. ఈ తండ్రి అయిన దేవునికి ఆది అంతము లేవు, ఆయన అనాది కాలము నుండి ఎల్లప్పుడూ ఉండేవాడు మరియు అంతులేని కాలము వరకు స్తుతింపబడదగిన వాడు తండ్రి అయిన దేవుడు ఒక్కడే. ఆయన సింహాసనం పూర్వకాలము నుండి స్థిరమైనది. కాబట్టి, తండ్రి అయిన దేవుడు ఆది అంతము లేనివాడై, తండ్రి అయిన దేవుడై ఉన్నాడు. ఈయన ఒక్కడే.

### చావులేనివాడు దేవుడు ఒక్కడే

**1 తిమోతి 6 : 16**

**సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వము గలవాడైయున్నాడు.**

**ప్రకటన 10 : 6**

**... యుగయుగములు జీవించుచున్న వాని ...**

**ద్వితీయోపదేశకాండము 32 : 40**

**(IRV) ... నేనెప్పటికీ జీవిస్తున్నట్టుగా ...**

**ఆదికాండము 21 : 33**

**... నిత్యదేవుడైన యెహోవా...**

చావులేనివాడు ఒకే దేవుడు. ఎవరూ సమీపించలేని వెలుగులో నివసించేవాడు. తండ్రి అయిన దేవుడు ఒక్కడే ఏ కాలంలోనైనా ఎల్లప్పుడూ ఉండేవాడు. ఈయన ఒక్కడే సర్వలోకానికి తండ్రి అయిన దేవుడు. ఈ ఒకే దేవుడు మాత్రమే చావులేనివాడు. మిగిలిన లోక దేవతలంతా చనిపోయే దేవతలు. దేవుడైన యేసు కూడా మరణించి పునరుత్థానమైన వారు (**అపొస్తలుల కార్యములు 2:24**). కాబట్టి, తండ్రి అయిన దేవుడు ఒక్కడే చావులేనివాడు.

## ➡ దేవుడిని యేసు వెల్లడిపరచాడు

**యోహాను 1 : 18**

**ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను.**

తండ్రి అయిన దేవుడిని ఎవరూ ఎప్పుడూ చూడలేదు, ఈ దేవుడిని ఆయన అద్వితీయ కుమారుడే లోకానికి వెల్లడిపరిచాడు. దేవుడిని యేసుక్రీస్తు తప్ప ఎవరూ తెలుసుకోలేరు (**మత్తయి 11:27**). అదేవిధంగా కుమారుడు ఎవరో అని యేసు గురించి ఎవరు తెలుసుకోలేరు. తండ్రి అయిన దేవుడు కుమారుడిని ఎవరికి వెల్లడిపరచాలని చిత్తగించాడో, అతడు తప్ప ఎవరూ యేసును కూడా తెలుసుకోలేరు (**లూకా 10:22**). ఈ విధంగా తండ్రిని కుమారుడు, కుమారుడిని తండ్రి లోకానికి వెల్లడిపరిచారు. ఇక్కడ ఒకరు రెండు వేషాలు వేయలేదు. తండ్రి వేరు, కుమారుడు వేరు. ఇద్దరూ ఒకరితో ఒకరు ఐక్యంగా ఒకే ఆలోచనతో ఉన్నారు. ఈ విధంగా, ఎవరూ చూడలేని దేవుడిని యేసు లోకానికి వెల్లడిపరిచాడు.

## ➡ దేవుడు పరలోకంలో ఉన్నాడు

**1 రాజులు 8 : 30**

**"…పరలోకమను నీ నివాసస్థలమందు నీవు ఆలకించుము."**

**యోబు 22 : 12**
**దేవుడు ఆకాశమంత మహోన్నతుడు కాడా?**

**మత్తయి 6 : 9**
**పర లోకమందున్న మా తండ్రీ …**

**కీర్తనలు 115 : 3; 123 : 1**
**మా దేవుడు ఆకాశమందున్నాడు …; ఆకాశమందు ఆసీనుడవైనవాడా, …**

**2 దినవృత్తాంతములు 16 : 9; 6 : 18**
**… యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది; … మనుష్యులతో కలిసి దేవుడు భూమియందు నివాసము చేయునా? …**

తండ్రి అయిన దేవుడు ఉన్న స్థలం పరలోకం. పైన పేర్కొన్న వాక్యాల ఆధారంగా దేవుడు పరలోకంలో ఉన్నాడు. కాబట్టి ఆయన అంతటా వ్యాపించి లేడు. దేవుడు ఈ భూమికి రాలేదు. ఆయన అద్వితీయ కుమారుడే ఈ లోకానికి వచ్చాడు. దేవుడు మనుష్యులతో భూమి మీద నివసించడు. కానీ, ఆయన కన్నులు లోకమంతటా సంచరిస్తూ ఉంటాయి. కాబట్టి, దేవుడు అంతటా వ్యాపించి ఉన్నవాడు కాదు. ఆయన పరలోకంలో ఉన్నాడు. మన విన్నపాలను పరలోకం నుండి వింటాడు.

## దేవుడు యేసు కంటే గొప్పవాడు

**యోహాను 14 : 28**

## తండ్రి నాకంటె గొప్పవాడు ...

### 1 కొరింథీయులకు 15 : 28

**మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును.**

తండ్రి అయిన దేవుడు యేసుక్రీస్తు కంటే గొప్పవాడు. ఎలాగంటే, యేసుక్రీస్తు పాదాల కింద సమస్తాన్ని లోబరచే పూర్తి అధికారాన్ని తండ్రి అయిన దేవుడు ఆయనకు ఇచ్చాడు. కాబట్టి, సమస్తము యేసుక్రీస్తు తన పాదాల కింద లోబరచుకోవడానికి సాధ్యపడింది. కాబట్టి, యేసు దేవునికి లోబడి ఉంటాడు. అందువల్ల దేవుడు యేసు కంటే శ్రేష్ఠమైన వాడు. తండ్రి మరియు యేసు సమానులు కారు. యేసు తండ్రి చేత పంపబడినవాడు. పంపినవాడు యజమాని. యజమాని తండ్రి అయిన దేవుడు. కాబట్టి, యేసు కంటే తండ్రి అయిన దేవుడు అందరి కంటే గొప్పవాడు (**యోహాను 13:16**). యేసు దేవునికి లోబడి ఉంటాడు.

## దేవుడు ఉన్నవాడై ఉన్నాడు

### నిర్గమకాండము 3 : 13

**మోషే చిత్తగించుము; నేను ఇశ్రాయేలీయుల యొద్దకు వెళ్లి వారిని చూచి మీ పితరుల దేవుడు మీ యొద్దకు నన్ను పంపెనని వారితో చెప్పగా వారు ఆయన పేరేమి అని అడిగిన యెడల వారితో నే నేమి చెప్పవలెనని దేవుని నడిగెను.**

తండ్రి అయిన దేవునికి నామములు ఇవ్వబడలేదు. మోషేను దేవుడు పిలిచి ఇశ్రాయేలు ప్రజలను నడిపించడానికి పంపినప్పుడు, మోషే

'దేవుడు నన్ను పంపాడు అని నేను వారితో చెప్పినప్పుడు, వారు ఆయన పేరు ఏమిటి అని అడిగితే నేను ఏమి చెప్పాలి' అని అడిగాడు. దేవుడు అతనితో: "నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడను" అని పిలవబడ్డాడు (**నిర్గమకాండము 3:6**). కాబట్టి, ఆయన మాట్లాడుతూ "నేను మీ పితరుల దేవుడను" అన్నాడు. ఆ తర్వాత దేవుడు అతనికి జవాబివ్వడాన్ని మనం చదువుతున్నప్పుడు: **నిర్గమకాండము 3:14** - "అందుకు దేవుడు నేను ఉన్నవాడను అనువాడనై యున్నానని మోషేతో చెప్పెను. మరియు ఆయన ఉండుననువాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను." దేవుడు తన నామమును అడిగిన మోషేతో **'ఉన్నవాడనై ఉన్నాను'** అని ఈ విధంగా చెప్పాడు. **కీర్తనలు 83:18** లో **"యెహోవా"** అను నామము కలవాడు అని చెప్పబడింది. కానీ, ఈ నామము ఉచ్చరించలేనిది. వాటిని మనం అచ్చులను కలిపి ఉచ్చరించినా అందులో మనకు తెలిసేది దేవుడు **ఉన్నవాడను అనువాడను** అనేదే. ఇదే ఇశ్రాయేలీయులతో చెప్పమన్న నామము.

## యెహోవా అనే నామము వచ్చిన విధానం

'ఇప్పుడు మనం దేవుడు తనను తాను వెల్లడిపరచుకున్న విధానాన్ని గురించి చూద్దాం.

హెబ్రీ భాషలో ఈ క్రింది విధంగా వ్రాయబడుతుంది:

**YHWH**

ఇది **ఉచ్చరించలేని పదము**. ఈ పదము మధ్యలో అచ్చులను చేర్చడం వల్ల, **హెబ్రీ భాషలో దేవుని నామము** ఈ క్రింది విధంగా పిలువబడుతోంది:

## "YaHWeH" / "YaHWaH" (యావే)

కొత్త నిబంధనలో గ్రీకు భాషలో ఆయన నామము ఈ క్రింది విధంగా మారింది:

## JHVH

గ్రీకు భాషలో క్రీస్తు అనే నామము హెబ్రీ భాషలో

## "UESHUA" (ఏషువా)

గ్రీకు భాషలో **JHVH** ఇందులో అచ్చులు చేర్చబడిన స్థితిలో తండ్రి నామము ఈ క్రింది విధంగా ఉచ్చరించబడులోంది:

## "JeHoVaH" (జెహోవా)

కానీ దేవుడు వెల్లడిపరిచిన ఈ నామమును ఎవరూ ఉచ్చరించలేనిదిగా మోషేకు వెల్లడిపరిచి, ఇది నిత్యకాలము తన నామముగా ఉంటుందని చెప్పడాన్ని మనం చదువుతాము. ఈ విధంగా ఉచ్చరించలేని పదానికి అచ్చును చేర్చి "**యెహోవా**" అని చెప్పబడింది.

### నిర్గమకాండము 3 : 15

**... నిరంతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థక నామము.**

మన తెలుగు బైబిల్లో కొన్ని చోట్ల మాత్రమే దేవుడిని యెహోవా అని అనువదించారు.

### కీర్తనలు 83 : 18 ; 68 : 4

**యెహోవా అను నామము ధరించిన నీవు మాత్రమే సర్వలోకములో మహోన్నతుడవని వారెరుగుదురు గాక.**

**దేవుని గూర్చి పాడుడి ఆయన నామమును బట్టి స్తోత్ర గానము చేయుడి ... యెహోవా అను ఆయన నామమును బట్టి ఆయన సన్నిధిని ప్రహర్షించుడి.**

## నిర్గమకాండము 6 : 2 – 3

**నేను సర్వశక్తి గల దేవుడను పేరున అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ప్రత్యక్షమైతిని కాని, యెహోవా అను నా నామమున నేను వారికి తెలియబడలేదు.**

## యెషయా 12 : 2; 26 : 4

**యెహోవా యెహోవాయే నాకు బలము ... ఆయన నాకు రక్షణాధారమాయెను**

**యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి.**

## యిర్మీయా 16 : 21 ; 33 : 2

**నా నామము యెహోవా అని వారు తెలిసికొనునట్లు ...**

**మాట నెరవేర్చు యెహోవా, స్థిరపరచవలెనని దాని నిర్మించు యెహోవా, యెహోవా అను నామము వహించినవాడే ఈలాగు సెలవిచ్చుచున్నాడు**

## హోషేయ 12 : 5

**యెహోవా అని, సైన్యములకధిపతియగు యెహోవా అని, ఆయనకు జ్ఞాపకార్థనామము.**

తండ్రి అయిన దేవుని నామము "**యెహోవా**" అనేదే. యెహోవా అంటే **ఉన్నవాడను అనువాడను** అని అర్థం. ఈ దేవుని నామము మన

తెలుగు బైబిల్లో తక్కువ సార్లు మాత్రమే వ్రాయబడింది. కానీ, పాత నిబంధనలో "**ప్రభువు**" లేదా "**యెహోవా**" అని ఉన్న ప్రతి చోట మూల భాషలో "**యెహోవా**" అనే ఉండాలి. ఇంగ్లీష్ బైబిల్లో "**LORD**" అని పెద్ద అక్షరాలతో ఉన్న ప్రతి చోట "**JEHOVAH**" అనే ఉండాలి. మూల భాషలో "**యెహోవా**" అనే పదం పాత నిబంధనలో సుమారు 7000 సార్లు వస్తుంది (**Refer: Strong's Concordance of the Bible**). ఈ యెహోవా అనే పదం అర్థం చేసుకోలేని మరియు ఉచ్ఛరించలేని అక్షర రూపంలో ఇవ్వబడినందున, తండ్రి అయిన దేవుడిని మనం పేరు పెట్టి పిలవడానికి ఆయన అనుమతించలేదు అనేదే నిజం. కారణం ఆయన నామమును వ్యర్థముగా ఉచ్ఛరించవద్దు అన్న ఆజ్ఞ ప్రకారం, ఆయన నామము ఇవ్వబడలేదు. అలా చేసేవారిని దేవుడు శిక్షించకుండా వదలడు (**నిర్గమకాండము 20:7**). కాబట్టి, దేవునికి నామము లేదు. యెహోవా అని మనం ఉచ్ఛరించడం దేనిని సూచిస్తుంది అంటే, **ఉన్నవాడను అనువాడను** అనే దానినే సూచిస్తుంది.

## తండ్రి అయిన దేవుని మహాత్యాలు

### కీర్తనలు 147 : 4 – 5 ; 145 : 3

**నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించియున్నాడు వాటికన్నిటికి పేరులు పెట్టుచున్నాడు. ; యెహోవా మహాత్మ్యము గలవాడు ఆయన అధికస్తోత్రము నొందదగినవాడు ఆయన మహాత్మ్యము గ్రహింప శక్యము కానిది**

### ద్వితీయోపదేశకాండము 10 : 17 – 18

**నీ దేవుడైన యెహోవా పరమ దేవుడును పరమ ప్రభువునై యున్నాడు. ఆయనే మహాదేవుడు పరాక్రమవంతుడు భయంకరుడైన దేవుడు.**

**ఆయన నరుల ముఖమును లక్ష్యపెట్టనివాడు, లంచము పుచ్చుకొననివాడు. ఆయన తలిదండ్రులు లేనివారికిని విధవరాలికిని న్యాయము తీర్చి, పరదేశియందు దయ యుంచి అన్నవస్త్రముల ననుగ్రహించువాడు.**

**1 తిమోతి 6 : 15, 16**

**శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు. సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వము గలవాడైయున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడు ....**

ఈ విధంగా తండ్రి అయిన దేవుడు, సర్వశక్తిమంతుడు, నీతిమంతుడు, అద్వితీయ సత్య దేవుడు, దేవదేవుడు, ప్రభువుల ప్రభువు, మహాత్మ్యము గలవాడు, శక్తిమంతుడు, భయంకరుడు, పక్షపాతం లేనివాడు, లంచము తీసుకోనివాడు, దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను ఆదరించేవాడు, న్యాయం చేసేవాడు, అన్యులను సత్కరించేవాడు, నిత్యానందము గల ఏక చక్రవర్తి, రాజుల రాజు, చావులేనివాడు, సమీపించలేని వెలుగులో నివసించేవాడు, మనుష్యులలో ఎవరూ చూడని వాడు, చూడలేని వాడు, కనికరము గలవాడు, జాలి గలవాడు, దయ గలవాడు, నిన్న నేడు ఏకరీతిగా ఉన్నవాడు, సృష్టికర్త, నిత్య తండ్రి, ఎవరితోనూ పోల్చలేనివాడు. ఈ విధంగా దేవుని మహాత్మ్యాలు కొలవలేనివి మరియు అంతుచిక్కనివిగా ఉన్నాయి. తండ్రి అయిన దేవుడు యెహోవా అను నామము గల అద్వితీయ సత్య దేవుడు ఒక్కడే, ఆయనకు సమానమైన వేరే దేవుడు

**ఎవరూ లేరు. ఈయన దేవతలందరికీ దేవుడు, ప్రభువులందరికీ ప్రభువు, ఈయన ఆది అంతము లేని అనాది దేవుడు. సమస్తానికీ సృష్టికర్త, ఒక్కడుగా చావులేనివాడు, పరలోకంలో ఆసీనుడై ఉన్నవాడు. యేసుక్రీస్తు కంటే గొప్పవాడు, ఉన్నవాడను అనువాడు.** కాబట్టి, తండ్రి అయిన దేవుడిని ఎవరితోనూ పోల్చలేము. ఆయనకు సమానులు లేరు. ఈ విధంగా, తండ్రి అయిన దేవుడు ఉన్నాడని పరిశుద్ధ బైబిల్ ద్వారా మనం చూశాము. ఇదే దేవుని మహాత్యాలు.

## ➡ దేవునికి సమానుడు ఎవరూ లేరు

### నిర్గమకాండము 15 : 11

**యెహోవా, వేల్పులలో నీవంటివాడెవడు పరిశుద్ధతను బట్టి నీవు మహానీయుడవు స్తుతి కీర్తనలను బట్టి పూజ్యుడవు అద్భుతములు చేయువాడవు నీవంటివాడెవడు**

ఎంతోమంది దేవతలు, ప్రభువులు ఉన్నప్పటికీ, తండ్రి అయిన దేవునికి సమానుడు ఎవరూ లేరు. ఆయన తప్ప వేరే దేవతలు లేరు (**నిర్గమకాండము 2 0 : 3 ).** దేవతలందరికంటే దేవుడు గొప్పవాడు (**నిర్గమకాండము 18:11; 2 దినవృత్తాంతములు 2:5**). దేవునికి సాటి అయిన వారు లేరు (**కీర్తనలు 71:19; 86:8**). అతిక్రమమును క్షమించడంలో దేవునికి సమానుడు లేడు (**మీకా 7:18**). దేవుడిని ఎవరితోనూ పోల్చలేము (**యెషయా 40:18**). ఈ విధంగా, దేవుడు సాటిలేని మహాదేవుడై ఉన్నాడు. ఈ దేవుని తర్వాత స్థానంలో ప్రభువైన యేసుక్రీస్తు ఉన్నాడు. కాబట్టి, తండ్రి అయిన దేవుడు మరియు కుమారుడైన యేసుక్రీస్తు ఒక్కరు కారు. దేవుడిని ఎవరి పోలికతోనూ పోల్చలేము. కానీ, యేసు దేవుని స్వరూపిగా ఉన్నాడు. దేవునికి సమానుడు కాదు.

## దేవుడు మహిమను వదులుకోడు

**యెషయా 48 : 11 ; 42 : 8**

**నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను. యెహోవాను నేనే; ఇదే నా నామము మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడను కాను నాకు రావలసిన స్తోత్రమును విగ్రహములకు చెందనియ్యను.**

తండ్రి అయిన దేవుడు తన మహిమను వేరే ఎవరికీ వదులుకోడు. ఈ మహిమను వేరే ఎవరూ పొందలేరు. ఆయన స్తుతిని వేరే ఎవరికీ ఇవ్వడు. ఈ మహిమ మరియు స్తుతి యేసు ఒక్కరికే ఇవ్వబడింది. కానీ అది యేసుకి తగిన మహిమగా ఉంది (**యోహాను 1:14**). అది దేవుని మహిమ కాదు. ఈ మహిమను యేసు విడిచిపెట్టకూడదని భాగ్యంగా భావించలేదని మనం ముందే చూశాము. అందుకే యేసు దేవునికి సమానుడు కాదని చెప్పబడిన దాని భావం. కానీ, ఈ దేవుడు దేవదూతలందరికంటే పైగా యేసును మాత్రమే తన యొద్ద హెచ్చించాడు. దేవుడిని ఎవరితోనూ, ఎవరి పోలికతోనూ పోల్చలేము (**యెషయా 46:5**). కానీ యేసు దేవుని స్వరూపిగా ఉన్నాడు.

## ఈ జ్ఞానము అందరిలో లేదు

**1 కొరింథీయులకు 8 : 5 – 7**

**ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము.**

## అయితే అందరియందు ఈ జ్ఞానము లేదు....

ఆకాశంలోనూ, భూమిలోనూ అనేక దేవతలు, ప్రభువులు ఉన్నా, తండ్రి అయిన ఒక్కడే దేవుడు మరియు ఒక్కడే ప్రభువు మనకు ఉన్నారు. ఆ ఒక్క దేవుని ద్వారానే సమస్తము కలిగింది. ఈ విధంగా ఒకే దేవుడు మరియు ఒకే ప్రభువు ఉన్నారనే జ్ఞానము అందరిలో లేదు. కాబట్టి, లోకంలో దేవతలు అని చెప్పబడినవన్నీ దేవతలు కావు. అదేవిధంగా, లోకంలో అనేకమంది ప్రభువులు అని చెప్పబడిన వారంతా ప్రభువులు కారు. ఒకే దేవుడు అంటే, ఉన్నవాడను అనువాడను అయిన దేవుడు. ఒకే ప్రభువు అంటే, విమోచన క్రయధనముగా లోకానికి వచ్చిన ప్రభువైన యేసుక్రీస్తు ఒక్కడే ప్రభువు. కాబట్టి, ఒకే దేవుడిని మరియు ఒకే ప్రభువును ఎరిగే జ్ఞానము మనలో ఉండును గాక!

-o-

## త్రిత్వము సంఘంలో ప్రవేశించిన విధానం

మన ప్రభువైన యేసుక్రీస్తు తన అపొస్తలులకు నిజమైన ఉపదేశాన్ని (సత్యాన్ని) ఇచ్చారు. మన రక్షకుడైన యేసు పునరుత్థానమై పరలోకానికి వెళ్ళిన తర్వాత సంఘాన్ని నడిపించే బాధ్యతను అపొస్తలులకు అప్పగించారు మన ప్రభువు.

### ఆది సంఘం అభివృద్ధి

ఆది సంఘాన్ని పెద్ద అపొస్తలుడైన పౌలు పర్యవేక్షకుడిగా ఉండి నడిపించారు. క్రీస్తు ఉపదేశం అన్ని దేశాలలో ప్రకటించబడటానికి దైవ చిత్తం ప్రకారం ఏర్పాట్లు చేశారు. పౌలు కాలంలో ఐదు ప్రదేశాలలో సంఘం ఎక్కువగా

అభివృద్ధి చెందింది. ముఖ్యంగా **1. యెరూషలేము, 2. అంతియొకయ, 3. కాన్స్టాంటినోపుల్, 4. అలెగ్జాండ్రియా, 5. రోమ్** వంటి ప్రదేశాలలో సంఘం పెరిగింది. పౌలు కాలపు సంఘంలో పవిత్రమైన క్రీస్తు ఉపదేశం ఉంది. నకిలీ ఉపదేశాలను పౌలు కఠినంగా వ్యతిరేకించారు. సంఘాల్లో హెచ్చరికలు ఇవ్వడాన్ని మనం కొత్త నిబంధనలో పౌలు పత్రికలలో చూడవచ్చు.

## అపొస్తలుడైన యోహాను హెచ్చరిక

అపొస్తలుడైన పౌలు త్యాగపూరిత మరణం తర్వాత, సంఘాన్ని నడిపించే పర్యవేక్షకుడిగా **'యోహాను'** ఉన్నారు. ఈయన కూడా క్రీస్తు ఉపదేశం పవిత్రంగా ఉండాలని సంఘాల్లో హెచ్చరించారు. అన్య ఉపదేశాల గురించి హెచ్చరికలు ఇచ్చారు. **2 యోహాను 1:7-10**, అపొస్తలుడైన యోహాను చివరగా జీవించిన క్రీస్తు శిష్యుడు. యోహాను క్రీ.శ 97-98 సంవత్సరంలో **"ప్రకటన గ్రంథం"** వ్రాసినట్లు చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు.

## ఆది సంఘంలో శ్రమలు

మొదటి శతాబ్దం తర్వాత ఆది సంఘంలో పెద్ద శ్రమల కాలం ప్రారంభమైంది. **రోమా చక్రవర్తులు నీరో, డయోక్లీషియన్ కాలాల్లో** నిజమైన సంఘ విశ్వాసులు ఘోరంగా హింసించబడ్డారు, చంపబడ్డారు. **"క్రీస్తును నమ్మడం వదిలేస్తే మీకు విడుదల"** అని ప్రకటించారు. అయినప్పటికీ క్రీస్తును నిరాకరించని నిజమైన బిడ్డలను సింహాల బోనుల్లో బంధించి, రాత్రి వేళల్లో మండుతున్న మంటలలో కట్టి సజీవ దహనం చేసి చంపారు. ఈ విధంగా రెండవ శతాబ్దం ముగిసే వరకు నిజమైన క్రీస్తు సంఘం అనేక విధాలుగా బాధపడి విశ్వాసంలో, సమర్పణలో, సత్యంలో స్థిరంగా

నిలబడింది. క్రీస్తు ఉపదేశాల మీద విశ్వాసం ఉంచి సత్యంలో పట్టుదలతో పనిచేసింది.

## పౌలు హెచ్చరిక

అపొస్తలుడైన పౌలు ముందే నకిలీ ఉపదేశకుల గురించి చెప్పారు. ఎందుకంటే, వారు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను పోగుచేసుకొని, సత్యమునకు చెవినియ్యక కల్పిత కథల వైపు తిరుగు కాలము వచ్చును **(2 తిమోతి 4:3-5)**. ఈ విధంగా అపొస్తలుడైన పౌలు చెప్పిన కాలం వచ్చింది.

## రోమా చక్రవర్తి కాన్‌స్టాంటైన్ (క్రీ.శ 315-330)

చక్రవర్తి కాన్స్టాంటైన్ మొదట తాను క్రైస్తవుడినని ప్రకటించి, తన సామ్రాజ్యం అంతా **'క్రైస్తవ సామ్రాజ్యం'** అని ప్రకటించాడు. రోమా చక్రవర్తే క్రైస్తవ మతాన్ని స్వీకరించడంతో, అనేకమంది అన్యులు చక్రవర్తి దయ కోసం మరియు ప్రభుత్వ ప్రయోజనాల కోసం, తమ అవసరాల కోసం మతం మారారు.

## ముగ్గురు దేవుళ్ళ సంఘంలో వచ్చిన విధానం

ప్రభువైన క్రీస్తు యేసు నిజమైన ఉపదేశాన్ని ఎరుగని రోమ్ మరియు గ్రీకు దేశ ప్రజలు తమ సాంస్కృతిక అలవాట్లతోనూ, విగ్రహ దేవతలతోనూ క్రైస్తవ మతంలో చేరారు. అన్యులు ముగ్గురు దేవతలను కలిగి ఉండి బహు దేవతారాధన చేసేవారు. **రోమన్లు - జుపిటర్, నెప్ట్యూన్, ప్లూటో. గ్రీకులు - హెర్క్యులస్, దేవతలు, మినర్వా. అష్షూరీయులు మరియు**

**బాబిలోనియన్లు - లోమస్, లోసురస్, ఏలివిన్. జర్మని - థోర్, వోడాన్, ఫ్రికో. హిందువులు - శివుడు, బ్రహ్మ, విష్ణువు. ఈజిప్షియన్లు - ఐసిస్, ఒస్సైరిస్, హోరస్ అని త్రిమూర్తి ఆరాధన కలిగి ఉండేవారు.** అన్య ప్రజలు క్రీస్తును స్వీకరించినా తమ దేవతారాధనలను, సంప్రదాయాలను వదలలేదు. వీరు దేవుని గురించి తెలియక ముగ్గురు దేవతలు ఉన్న చోట తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అని వీరు ముగ్గురు దేవుళ్ళు అని చెప్పడానికి మరియు ఆరాధించడానికి కారణమైంది. ఈ విధంగా, ముగ్గురు దేవుళ్ళు ఒక్కరే అని సంఘంలోకి రావడానికి కారణమైంది.

## నిసియా కౌన్సిల్ (క్రీ.శ 325)

ఇటువంటి పరిస్థితుల్లో '**అతనాసియస్**' అనే పెద్ద బిషప్ '**తండ్రి మరియు కుమారుడు ఒక్కరే**' అని చెప్పారు. కానీ '**ఏరియస్**' అనే బిషప్ బైబిల్ వాక్యాల ప్రకారం '**తండ్రి అయిన ఒక్కడే దేవుడు ఉన్నారు. ఆయన కుమారుడే మన రక్షకుడైన యేసు**' అని, ఇద్దరూ ఒక్క దేవుడు కాదు అని బైబిల్ వాక్యాల ప్రకారం చెప్పారు. ఈ విధంగా రెండు వర్గాల వారు వాదిస్తుండటంతో దీని గురించి **నిర్ణయించడానికి క్రీ.శ 325 లో 'నైసియా' అనే ప్రదేశంలో చక్రవర్తి కాన్స్టాంటైన్ 220 మంది బిషప్ లను రప్పించి సమావేశం నిర్వహించాడు.** అప్పటికే '**బహుదేవతారాధన**' గల వారు అనేకులు '**క్రైస్తవ మతంలో**' ఎక్కువగా ఉండటం వల్ల మెజారిటీ బిషప్ లు '**అతనాసియస్**' ను సమర్థించారు. నిజమైన ఉపదేశాన్ని చెప్పిన '**ఏరియస్**' అవమానించబడ్డాడు. తర్వాత ఏరియస్ అనే వ్యక్తిని విషం పెట్టి చంపివేశారు.

## నైసియా విశ్వాస ప్రమాణం

**క్రీ.శ 325 లో నైసియా సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం**

**'తండ్రి మరియు కుమారుడు ఒక్కరే' అని విశ్వాస ప్రమాణాన్ని విడుదల చేశారు.** ఆది సంఘం కలిగి ఉన్న అపొస్తలుల విశ్వాస ప్రమాణాన్ని తోసిపుచ్చి కొత్త విశ్వాస ప్రమాణాన్ని ఏర్పాటు చేశారు. కొంతకాలం తర్వాత **క్రీ.శ 381 లో నైసియా విశ్వాస ప్రమాణంలో అనేక పదాలు చేర్చబడి 'తండ్రి మరియు కుమారుడు ఒక్కరే'** అని నిరూపించడానికి ప్రయత్నించారు. మొదటి 3 శతాబ్దాల వరకు ఆది సంఘంలో లేని కలుపు మొక్క వంటి ఉపదేశం బయటకు వచ్చింది. చక్రవర్తి కాన్స్టాంటైన్ రాజకీయాలతో మతాన్ని కలిపి ప్రయోజనం పొందాడు.

## అతనాసియస్ విశ్వాస ప్రమాణం

వివిధ అన్య వర్గాలకు చెందిన ప్రజలు బహుదేవతారాధన, ఆచారాలు, పండుగలు వంటి వాటిని క్రైస్తవ మతంలో కూడా చేయాలనుకున్నారు. మనం ఇంతకుముందు చూసినట్లుగా త్రిమూర్తి ఆరాధన ఎక్కువగా ఉన్నందున, ఇంకా **'ఒక దేవుడు'** అవసరమయ్యాడు. అప్పటికే తండ్రి-కుమారుడు ఇద్దరుగా ఉన్నారు, ఇంకా ఒకరు కావాలని **పరిశుద్ధాత్మను ఒక దేవుడిగా తీసుకుని** ముగ్గురు దేవుళ్ళు క్రైస్తవ మతంలో కూడా ఉన్నారని నిరూపించడానికి ఐదవ శతాబ్ద కాలంలో కొత్త విశ్వాస ప్రమాణాన్ని సృష్టించారు. ఇదే **'అతనాసియస్ విశ్వాస ప్రమాణం'**. ఇందులో, పరిశుద్ధాత్మ కూడా ఒక దేవుడు అని నిరూపించడానికి అనేక పదాలను చేర్చి ఉపయోగించారు. **'తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ'** ముగ్గురుగా ఉన్నారు. కానీ, **'ముగ్గురూ ఒక్కరే'** అని వింతైన, అర్థం కాని, బైబిల్ ఆధారం లేని కలుపు మొక్క వంటి ఉపదేశం **సంఘంలోకి క్రీ.శ 5 వ శతాబ్దంలోనే మొదటిసారిగా ప్రవేశించింది.** ఈ ఉపదేశానికి **'త్రిత్వము'** అని పేరు పెట్టబడింది. **మొదటి నాలుగు శతాబ్దాల వరకు 'త్రిత్వ ఉపదేశం' ఆది సంఘంలో** లేదనే విషయాన్ని బాగా గమనించాలి.

బైబిల్లో ఎటువంటి ఆధారం లేదు. అందువల్ల త్రిత్వ ఉపదేశాన్ని నిరూపించి చూపే ఉద్దేశంతో, చాలా కాలం తర్వాత **15 వ శతాబ్దంలో, 'ఎరాస్మస్' అనే రాజు కాలంలో (1 యోహాను 5:7) అనే వాక్యాన్ని కొత్తగా చేర్చారు.** ఈ వాక్యం చేర్చబడిందని సులభంగా తెలుసుకోవచ్చు. మన బైబిల్లో ఈ వాక్యం బ్రాకెట్లలో ఉండటాన్ని గమనించి తెలుసుకోవచ్చు. ఇదే వాక్యాన్ని గ్రీకు భాషలోని మూల ప్రతిలలో చూడలేము. ఎలాగైనా సత్యంలో కలుపు మొక్కను నాటాలని కల్పిత కథలు వస్తాయని అపొస్తలుడైన పౌలు ఇచ్చిన హెచ్చరిక నెరవేరింది.

| **విశ్వాస ప్రమాణం** | **కాలం** | **పదాలు** |
|---|---|---|
| అపొస్తలుల విశ్వాస ప్రమాణం | 1-3 శతాబ్దం | 115 |
| నిసియా విశ్వాస ప్రమాణం | క్రీ.శ. 325 | 230 |
| అతనాసియస్ విశ్వాస ప్రమాణం | 5వ శతాబ్దం | 702 |

1. మొదటి మూడు శతాబ్దాల్లో ఉపయోగించిన ఆది **అపొస్తలుల విశ్వాస ప్రమాణమే** నిజమైనది అనే సత్యాన్ని చెప్పడానికి తక్కువ పదాలే **(115)** సరిపోయాయి.
2. **నైసియా విశ్వాస ప్రమాణం** క్రీ.శ 325లో అధికంగా **(230)** పదాలను కలిగి ఉండి **'ఇద్దరూ ఒక్కరే'** అని చెప్పింది.
3. **అతనాసియస్ విశ్వాస ప్రమాణం** 5వ శతాబ్దంలో **(702)** పదాలతో బయటకు వచ్చి బైబిల్లో లేని, క్రీస్తు యేసు చెప్పని త్రిత్వ ఉపదేశాన్ని నిరూపించడానికి అనేక నకిలీ పదాలను కలిగి ఉన్నదని మనం గమనించాలి.

మీకోసం ఈ మూడు విశ్వాస ప్రమాణాలను క్రింద గమనించగలరు.

## అపొస్తులుల విశ్వాస ప్రమాణము

1. ఆకాశమును భూమిని సృష్టించిన, సర్వశక్తి గల తండ్రి అయిన దేవునిలో మరియు తన అద్వితీయ కుమారుడు, మన ప్రభువైన, యేసు క్రీస్తులో నేను విశ్వసించుచున్నాను
2. ఆయన (యేసు క్రీస్తు) పరిశుద్ధాత్మ ద్వారా జన్మించి, కన్య మరియకు పుట్టెను, పొంతి పిలాతు కింద శ్రమపడేను; సిలువ వేయబడి, మరణించి, సమాధి చేయబడెను. మూడవ రోజు మృతులలోనుండి లేచెను
3. పరలోకానికి ఆరోహణుడై, దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను అక్కడనుండి సజీవులకును, మృతులకును తీర్పుతీర్చుటకు ఆయన వచ్చును
4. పరిశుద్దాత్మలో నేను విశ్వసించుచుచున్నాను పరిశుద్ధుల సమాజమైన, పరిశుద్ధమైన సార్వత్రిక సంఘములో నేను విశ్వసించుచున్నాను. పాపక్షమాపణలో, శరీరం యొక్క పునరుత్థానంలో, నిత్యజీవితంలో నేను విశ్వసించుచున్నాను.

ఆమెన్.

## నైసియా విశ్వాస ప్రమాణం (Nicene Creed)

1. పరలోక భూలోకములకును, దృశ్యాదృశ్యములైన అన్నిటికిని సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన ఒక్కడే దేవుని నమ్ముచున్నాను. దేవుని అద్వితీయ కుమారుడును ఒక్కడే

ప్రభువునైన యేసుక్రీస్తును నమ్ముచున్నాను.

2. ఆయన అన్ని లోకములకన్న ముందు, తన తండ్రినుండి జన్మించినవాడును, దేవుని నుండి దేవుడును, వెలుగు నుండి వెలుగును, నిజమైనదేవుని నుండి నిజమైన దేవుడును, సృజింపబడక జన్మించినవాడును, తండ్రితో ఏకత్వము గలవాడునైయున్నాడు.

3. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. ఆయన మనుష్యులమైన మన కొరకును, మన రక్షణ కొరకును, పరలోకమునుండి దిగివచ్చి, పరిశుద్ధాత్మ వలన కన్యయగు మరియయందు శరీరధారియై, మనుష్యుడాయెను. ఆయన మనకొరకు పొంతి పిలాతు కాలమందు సిలువ వేయబడెను.

4. ఆయన బాధపడి పాతిపెట్టబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున తిరిగి లేచి, పరలోకమునకెక్కి, తండ్రి కుడిచేతివైపున కూర్చుండియున్నాడు. ఆయన సజీవులకును, మృతులకును తీర్పుతీర్చుటకు మహిమతో తిరిగివచ్చును. ఆయన రాజ్యమునకు అంతము లేదు. పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.

5. ఆయన ప్రభువును, జీవమిచ్చువాడును, తండ్రి నుండియు కుమారునినుండియు, బయలుదేరువాడును, తండ్రితోను, కుమారునితోను కూడ ఆరాధింపబడి, మహిమ పొందువాడును, ప్రవక్తల ద్వారా పలికినవాడునై యున్నాడు.

6. మరియు సార్వత్రికమును, అపోస్తలికమునైన ఒక్కటే పరిశుద్ధ సంఘమును నమ్ముచున్నాను. పాపవిమోచనము కొరకైన ఒక్కటే బాప్తీస్మమును ఒప్పుకొనుచున్నాను. మృతుల పునరుత్థానము

కొరకును, రాబోవు యుగము యొక్క జీవము కొరకును ఎదురుచూచుచున్నాను.

ఆమేన్.

## అతనాసియస్ విశ్వాస ప్రమాణం

(ఇంగ్లాండు, ఐర్లాండు దేశాల సభా క్రమమును బట్టి యున్న 'సామాన్య ప్రార్ధన పుస్తకము' 1853సం. మద్రాసు అనువాద ప్రతినుండి

-------

1. రక్షింపబడుటకు ఇచ్ఛయించేవాడెవడో, వాడు, అన్నిటికంటే ముందుగా, సార్వత్రికమైన విశ్వాసమును గైకొనవలసినది:

2. ప్రతివాడు ఆ విశ్వాసమును సంపూర్ణముగాను నిష్కళంకముగాను కాపాడితేనే గాని, లేనిపక్షమునందు, వాడు నిస్సందేహముగా నిత్య నాశనమును పొందును;

3. అయితే సార్వత్రికమైన విశ్వాసము ఏమంటే: మనము పురుషులను తారుమారు చేయక, సత్తాను భేదించక

4. త్రిత్వమునందు ఏక దేవునిన్ని, ఏకత్వమునందు త్రిత్వమునున్ను ఆరాధించవలసినది.

5. ఎందుకంటే తండ్రి అనే పురుషుడు ఒకడున్ను, కుమారుడనే పురుషుడు మఱి ఒకడున్ను, పరిశుద్ధాత్మయనే పురుషుడు మఱి ఒక డున్ను.

6. అయితే తండ్రి యొక్కయున్ను, కుమారుని యొక్కయున్ను

పరిశుద్ధాత్మ యొక్కయున్ను దేవత్వమంతా ఒకటే: మహిమ సమానము; ఘనత సహ నిత్యము.

7. తండ్రి ఎటువంటివాడో, కుమారుడు అటువంటివాడు; పరిశుద్ధాత్మయున్ను అటువంటివాడే.

8. తండ్రి సృజింపబడనివాడు, కుమారుడు సృజింపబడనివాడు, పరిశుద్ధాత్ముడు సృజింపబడని వాడు.

9. తండ్రి అమేయుడు, కుమారుడు అమేయుడు, పరిశుద్ధాత్మ అమేయుడు.

10. తండ్రి నిత్యుడు, కుమారుడు నిత్యుడు, పరిశుద్ధాత్మ నిత్యుడు.

11. అయినప్పటికిన్ని వారు ముగ్గురు నిత్యులు కారు. ఏక నిత్యుడే.

12. ఆలాగుననే ముగ్గురు అమేయులే గాని, ముగ్గురు సృజింపబడని వారే కాని, లేరు; అయితే ఒక్క సృజింపబడనివాడున్ను, ఒక్క అమేయుడున్ను;

13. ఆ చొప్పుననే తండ్రి సర్వశక్తుడు, కుమారుడు సర్వశక్తుడు, పరిశుద్ధాత్ముడు సర్వశక్తుడు.

14. అయినప్పటికిన్ని, వారు ముగ్గురు సర్వశక్తులుకారు ఒక్క సర్వశక్తుడే.

15. ఆలాగుననే తండ్రి దేవుడు, కుమారుడు దేవుడు, పరిశుద్ధాత్ముడు దేవుడు.

16. అయినప్పటికిన్ని, వారు, ముగ్గురు దేవులుకారు; ఒక్క దేవుడే.

17. ఆలాగుననే తండ్రి ప్రభువు; కుమారుడు ప్రభువు; పరిశుద్ధాత్ముడు ప్రభువు.

18. అయినప్పటికిన్ని, వారు ముగ్గురు ప్రభువులు కారు; ఒక్క ప్రభువే.

19. ఎందుకంటే ఒక్కొక్క పురుషుడు స్వయముగా దేవుడనిన్ని, ప్రభుడనిన్ని క్రైస్తవ సత్యము వల్ల ఏలాగునను ఒప్పుకొనక తీరదో

20. అలాగుననే సార్వత్రికమైన మతమువల్ల, ముగ్గురు దేవులే కాని, ముగ్గురు ప్రభువులే కాని ఉన్నారని చెప్పవల్లకాదు.

21. తండ్రి ఎవరి చేతనున్ను చేయబడక, సృజింపబడనున్ను జన్మింపబడనున్ను లేదు.

22. కుమారుడు కేవలమున్ను తండ్రిలో నుంచి అయి ఉన్నాడు. చేయబడనున్ను సృజింపబడనున్ను లేదు కాని జన్మించబడిన వాడైయున్నాడు.

23. పరిశుద్ధాత్మ తండ్రినుంచిన్ని కుమారునుంచిన్ని ఉన్నాడు; చేయబడనున్ను సృజింపబడనున్ను జన్మింపబడనున్ను లేదు కాని, బయలు దేరే వాడై యున్నాడు.

24. కాబట్టి ముగ్గురు తండ్రులు లేరు, ఒక్క తండ్రియే; ముగ్గురు కుమారులు లేరు, ఒక్క కుమారుడే; ముగ్గురు పరిశుద్ధాత్మలులేరు, ఒక్క పరిశుద్ధాత్ముడే.

25. మఱిన్ని ఈ త్రిత్వమునందు ఒకడున్ను మొదటివాడే కాని తరువాతివాడే కాని కాడు; ఒక్కడున్ను అధికుడే కాని న్యూనుడే కాని కాడు;

26. అయితే ముగ్గురు పురుషులున్ను కూడి సహనిత్యులు, సహ సమానులునైయున్నారు.

27. అది గనుక పయిని చెప్పినట్టు, అన్నిటిలో, త్రిత్వమునందు

ఏకత్వమున్ను ఏకత్వమునందు త్రిత్వమున్ను ఆరాధింపవలసినది.

28. కాబట్టి రక్షింపబడుటకు ఇచ్ఛయించేవాడు, త్రిత్వమును గురించి ఈ చొప్పున యోచించ వలసినది.

29. ఇంతే కాకుండా నిత్య రక్షణమునకు ఆవశ్యకమైన దేమంటే మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మనుష్యావతారమును సరిగా విశ్వసింపవలసినది.

30. ఎందుకంటే మనము నమ్మి ఒప్పుకో వలసిన క్రమమైన విశ్వాసము ఏదంటే; దేవుని కుమారుడైన మన ప్రభువైన యేసు క్రీస్తు, దేవుడున్ను మనుష్యుడున్ను అయి ఉన్నాడు;

31. సృష్టికి పూర్వము జన్మింపబడి, తండ్రి యొక్క సత్తాలో నుంచి దేవుడున్ను లోకములో పుట్టి తన తల్లి యొక్క సత్తానుంచి మనుష్యుడున్ను అయి యున్నాడు;

32. సంపూర్ణ దేవుడున్ను; జ్ఞానముగల ఆత్మ యున్ను మనుష్య మాంసమున్ను కలవాడైయున్న సంపూర్ణ మనుష్యుడున్ను;

33. దేవత్వ విషయమై తండ్రితో సమానుడు; మనుష్యత్వ విషయమై తండ్రి కంటే అధముడు.

34. ఆయన దేవుడున్ను మనుష్యుడున్ను అయి ఉండినప్పటికిన్ని, ఆయన రెండు కాకుండా ఒక్క క్రీస్తు అయి ఉన్నాడు;

35. దేవత్వము, మనుష్యత్వముగా మారి పోవడముల్ల కాదు గాని, దేవుని లోనికి మనుష్యత్వమును స్వీకరించడము వల్లనే ఒక్క క్రీస్తు;

36. సత్తాయొక్క తారుమారు వల్ల కాకుండా, పురుషతత్వమువల్ల కేవలమున్ను ఒక్క క్రీస్తు.

37. ఎందుకంటే జ్ఞానముగల ఆత్మయున్ను మాంసమున్ను ఒక్క మనుష్యుడై ఉన్నట్లు, దేవుడున్ను మనుష్యుడున్ను ఒక్క క్రీస్తైయున్నాడు.
38. ఆయన మన రక్షణకొఱకై శ్రమపడి, అదృశ్య లోకములోనికి దిగి, చచ్చిపోయిన వారిలోనుంచి మూడవ దినమందు తిరిగి లేచెను.
39. ఆయన పరలోకమునకు ఆరోహించి, సర్వశక్తిగల దేవుడైన తండ్రియొక్క కుడిచేతి యొద్ద కూర్చుండి యున్నాడు;
40. ఆయన అక్కడినుంచి బ్రతికి యుండే వారినిన్ని చచ్చిన వారినిన్ని విమర్శించుటకు వచ్చును.
41. ఆయన వచ్చినప్పుడు మనుష్యులందరున్ను వారివారి శరీరములతో తిరిగి లేచి
42. వారి స్వక్రియలను గూర్చి లెక్క ఒప్పగింతురు.
43. మేలు చేసినవారు నిత్యజీవము లోనికిన్ని, కీడు చేసినవారు నిత్యాగ్ని లోనికిన్ని వెళ్లుదురు.
44. సార్వత్రికమైన విశ్వాసము ఇదే; దీనిని ప్రతి వాడున్ను గట్టిగా నమ్మితేనే కాని రక్షింపబడలేడు.

తండ్రికిన్ని కుమారునికిన్ని పరిశుద్ధాత్మకున్నూ మహిమ; ఆదియందున్ను ఇప్పుడున్ను ఎల్లప్పుడున్ను యుగయుగములందున్ను ఉన్నట్టు కలుగును గాక, ఆమేన్.

## యేసుక్రీస్తు చెప్పని త్రిత్వము

మన ప్రభువైన యేసుక్రీస్తు త్రిత్వము గురించి చెప్పి ఉంటే, అపొస్తలులు దానిని ప్రకటించేవారు కదా. బైబిల్లో ఎక్కడా త్రిత్వము అనే

పదమే లేదనే విషయాన్ని గమనించాలి. ఆది సంఘంలో లేని త్రిత్వ ఉపదేశం ఐదవ శతాబ్దంలో కలుపు మొక్క ఉపదేశంగా సంఘంలో ప్రవేశించింది. మన ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధాత్మను గురించి మాట్లాడేటప్పుడు **'పై నుండి వచ్చు శక్తి'** అన్నారు. ఈ విధంగా ప్రభువైన యేసుక్రీస్తు చెప్పని, బైబిల్ వాక్యాల్లో లేని త్రిత్వ బోధ ఒక నకిలీ కలుపు మొక్క ఉపదేశమని తెలుసుకుని మనం సత్యానికి చెవినిచ్చేలా దేవుడు కృప చేయును గాక.

త్రిత్వము అనేది బైబిల్లో చెప్పబడని బోధ. ఈ బోధ మానవ బోధకుల నుండి వచ్చింది. త్రిత్వము అనే ముగ్గురు దేవుళ్ళు క్రైస్తవంలో లేరు. తండ్రి అయిన దేవుడు ఒక్కడే. కుమారుడైన యేసుక్రీస్తు మధ్యవర్తి. వీరిద్దరిని ఎరగడమే నిత్యజీవం. మూడవది అయిన పరిశుద్ధాత్మ ఒక వ్యక్తి కాదు. అది దేవుని శక్తి. ఈ శక్తివంతమైన పరిశుద్ధాత్మ ద్వారా తండ్రిని, కుమారుడిని తెలుసుకోగలం. కాబట్టి, పరిశుద్ధాత్మను తెలుసుకోవలసిన అవసరం లేదు. పరిశుద్ధాత్మ ద్వారా మనం తెలుసుకోబడతాము. కాబట్టి, త్రిత్వము అనేది బైబిల్ అంగీకరించని, మనుష్యుల ద్వారా మార్చబడిన మానవ బోధ. క్రైస్తవులు దేవుడిని ఆరాధించడంలోని ఉద్దేశ్యం నిత్యజీవాన్ని పొందడమే. ఈ నిత్యజీవాన్ని ఒకరు పొందాలంటే, అద్వితీయ సత్య దేవుడిని, ఆయన పంపిన కుమారుడైన యేసుక్రీస్తును ఎరగడమే నిత్యజీవం **(యోహాను 17:3). యేసు మొదటి రాకడ రోజుల్లో దేవుడిని మాత్రమే ఉంచుకొని యేసును తిరస్కరించారు. కాని యేసు రెండవ రాకడ రోజుల్లో యేసును మాత్రమే ఉంచుకొని తండ్రిని తిరస్కరిస్తున్నారు.** బైబిల్ ఏమి చెబుతుందంటే, దేవుని యందును, యేసు నందును విశ్వాసము ఉంచాలి **(యోహాను 14:1)**. ఈ దేవునితోనూ, యేసుతోనూ మనకు సహవాసం ఉండాలి **(1 యోహాను 1:3)**. దేవుడు ఇచ్చిన పరిశుద్ధాత్మ తండ్రితోనూ ఆయన కుమారుడైన యేసుతోనూ మనలను ఐక్యం చేస్తుంది.

**యోహాను 8 : 32**

**అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా**

**యోహాను 17 : 17**

**నీ వాక్యమే సత్యము.**

దేవుడు తానే తండ్రితోనూ, కుమారుడితోనూ సహవాసం కలిగి ఉండటానికి కృప చేయును గాక!

**ఆమెన్**




# పరలోక దేవ మినిస్ట్రీస్



## సమర్పించు

## Free Bible Study (Telugu)

మరింత సమాచారం కోసం సంప్రదించగలరు.

+91 730 53 53 23 5 freebiblestudytelugu@gmail.com